వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 80 విశాఖపట్నం, 01 జనవరి 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## నగరాభివృద్ధిలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది -మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరాభివృద్ధిలో జర్నలిస్టులు అందించిన సహకారం మరువలేనిదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. ఇక్కడ సీతమ్మ ధార విజెఎఫ్ వినోద వేదికలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం 2023 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను పలువురు అతిథులతో కలిసి మేయర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో విశాఖ అగ్రగామి గా నిలిచింది అంటే అందుకు జర్నలిస్టుల సహకారమే ప్రధానమన్నారు. దేశ వ్యాప్తంగా స్వచ్ఛ సర్వేక్షన్ లో మహావిశాఖకు నాలుగో రాంక్ రావడంలో కూడా మీడియా ప్రధాన పాత్ర పోషించింది అన్నారు. గౌరవ అతిథిలుగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ అక్కర మాని విజయ నిర్మల, పిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ, జి సి సి కార్పొరేషన్ చైర్మన్ శోభ స్వాతిరాణి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండ రమాదేవి లు పాల్గొని మాట్లాడుతూ సమాజములో మీడియా వల్లే అన్ని విషయాలు ప్రజలకూ తెలియ చేయగలుగుతున్నామన్నారు. సభ్యుల సంక్షేమానికి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయమన్నారు.. ప్రతీ పండుగను క్రమము తప్పకుండా నిర్వహించడం, జర్నలిస్టులకు క్రీడలతో పాటు అనేక సంక్షేమ ఫలాలు అందించడం అభినందనీయమన్నారు. నూతన సంవత్సరంలో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఆనందమయ జీవనం గడపాలని వీరంతా ఆకాంక్షించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శీను బాబు మాట్లాడుతూ గడిచిన ఏడాదిలో తమ సభ్యుల కోసం ఎంతగానో శ్రమించి అనేక కార్యక్రమాలను విజయవంతం చేసామన్నారు. దసరా, దీపావళి పండుగలు నిర్వహించడము తో పాటు మీడియా అవార్డుల ప్రధానోత్సవం కూడా అత్యంత ఘనము గా నిర్వహించామన్నారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ఏటా ఉపకార వేతనాలు అందజేస్తున్నామన్నారు. తమ కార్యవర్గం హయాంలో కేవలం సభ్యుల వైద్య సదుపాయాలు కోసం సుమారు 22లక్షలు వెచ్చించామన్నారు..

నూతన సంవత్సర వేడుకలతో పాటు జనవరి 3 నుంచి జర్నలిస్టుల క్రీడా సంబరాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఫోరం కార్యదర్శి దాడి రవికుమార్ . ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజ్ పట్నాయక్ లు మాట్లాడుతూ అందరి

(మిగతా 2లో)

## ఆధునీకరించిన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ లాబరేటరీ ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రయోగశాలలను స్థాపించి, అభివృద్ధి చేసే విధంగా కృషిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ లాబరేటరీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆచార్యులతో భేటీ అయ్యారు. కంప్యూటర్ రంగంలో వర్తమాన పరిశోధన రంగాలపై విభాగంలో ఐదారు పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆచార్యులు తమ నిపుణత కలిగిన అంశాన్ని ఆధారంగా చేసుకుని ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులను ఆయా రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి, వారిలో

(మిగతా 2లో)

## గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం: 9 మంది మృతి



**అహమ్మదాబాద్/గుజరాత్:** ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న వారు ఫార్చ్యూనర్ కారులో బయలుదేరారు. ప్రతినిత్యం ఓరూట్‌లో బస్సు సంచరిస్తోంది. బస్సులో ప్రయాణికుల రద్దీకూడా ఎక్కువగానే ఉంటుంది. నూతన సంవత్సరం వేడుకలు గ్రాండ్ గా చేసుకోవాలని అందరూ సిద్ధం అవుతున్న సమయంలో ఫార్చ్యూనర్ కారు- బస్సు ఢీకొనడంతో ఆరోడ్డు మీద శవాలు చెల్లాచెదురుగా పడ్డాయి.

గుజరాత్‌లోని నవ్‌సారిలో బస్సు, ఫార్చ్యూనర్ కారు మధ్య జరిగిన ఘోర ప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందారు. ఇదే ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 32 మందికి తీవ్రగాయాలైనాయి. ఈ ప్రమాదంలో గాయపడిన 32 మందిలో 17 మందిని వల్సాద్‌లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరో 14 మందిని నవాన్‌సారిలోని ఆసుపత్రుల్లో చేర్పించారు.

విషమంగా ఉన్న మరో వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం సూరత్‌కు తరలించినట్లు అదనపు జిల్లా కలెక్టర్ కేతన్ జోషి మీడియాకు తెలిపారు. తొమ్మిది మృతదేహాలను పోలీసు బృందాలు పోస్టుమార్టం నిమిత్తం తరలించారని కేతన్ జోషి తెలిపారు. ఫార్చ్యూనర్ కారులో తొమ్మిది మంది ప్రయాణికులు ఉన్నారు. కారులో ప్రయాణిస్తున్న వారు ఒక సంస్థలో ఉద్యోగాలు చేస్తున్నారని పోలీసులు చెప్పారు.

అహమ్మదాబాద్ నుండి వల్సాద్‌కు బస్సు బయలుదేరిందని, బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారని పోలీసులు అన్నారు. వేగంగా వెలుతున్న బస్సు- కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు అన్నారు. న్యూఇయర్ వేడుకులకు కారులో కంపెనీ ఉద్యోగులు బయలుదేరారని పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగు చూసింది.

## భారత్‌లో కరోనా కొత్త వేరియంట్- గుజరాత్ లో తొలి కేసు

చైనా నుంచి మిగిలిన దేశాలకు వ్యాపించి అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారి కొత్త రూపాలు ధరిస్తోంది. వేగంగా జన్యుమార్పులకు గురవుతున్న కరోనా వైరస్ కు చెందిన ఓ కొత్త వేరియంట్ ను భారత్ లో గుర్తించారు. దీన్ని కొవిడ్ ఎక్స్ బీబీ 1.5 వేరియంట్ గా పిలుస్తున్నారు. గుజరాత్ లో నమోదైన ఓ కేసులో ఈ కొత్త వేరియంట్ ను గుర్తించారు.



అమెరికా వైద్య నిపుణులు కొవిడ్ ఎక్స్ బీబీ 1.5 రకాన్ని సూపర్ వేరియంట్ అంటున్నారు. ఇది బీక్యూ.1 వేరియంట్ కంటే 120 రెట్లు అధికవేగంతో వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఇటీవల ఈ వేరియంట్ తో అమెరికాలో కొన్ని కరోనా కేసులు వెల్లడయ్యాయి.

చైనా సంతతి అమెరికా వైద్య నిపుణుడు ఎరిక్ ఫీగల్ డింగ్ దీనిపై స్పందిస్తూ,

(మిగతా 2లో)

## నేటి నుండి రూ. 250 పెరగనున్న పింఛన్



కొత్త సంవత్సరం ప్రారంభం వేళ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన ఎన్నికల హామీల అమల్లో మరో ముందడుగు వేసారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో 95 శాతం పూర్తి చేసామని చెబుతున్న ముఖ్యమంత్రి..పెన్షన్ లబ్ధిదారులకు నూతన సంవ్సతరం సందర్భంగా కానుక ప్రకటించారు. రేపటి నుంచి వారికి ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని పెంచనుంది. ప్రస్తుతం అందిస్తున్న రూ 2,500 నుంచి 2,750 కి పెన్షన్ మొత్తాన్ని పెంచుతూ రేపటి నుంచే అందించనుంది. పెన్షన్ పెంపు వేళ వారం రోజుల పాటుగా వారోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది.

నవరత్నాల్లో మరో హామీ అమలు నాడు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్ 'నవరత్నాలు' హామీలో భాగంగా పెన్షన్‌ను దశల వారీగా పెంచుతామని, మొత్తం రూ. 3,000 అందిస్తామని చెప్పారు. ఆ హామీ మేరకు ఏటా రూ. 250 చొప్పున పెన్షన్‌ను పెంచుతూ వస్తోంది జగన్ సర్కార్. ఇందులో భాగంగానే జనవరి 1వ తేదీ నుంచి పెంచిన పెన్షన్‌ను పంపిణీ చేస్తారు. దీంతో పాటుగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడున్న లబ్దిదారులే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 2.31 లక్షల మందికి పెన్షన్ మంజూరు చేసింది ప్రభుత్వం. దాంతో దేశంలోనే అత్యధికంగా 64 లక్షల మందికి పైగా పెన్షన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఇక పాత, కొత్త పెన్షన్ లబ్ధిదారులు కలుపుకొని.. రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మందికిపైగా పెన్షన్ అందనుంది.

ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్ జనవరి 1వ తేదీ ఆదివారం అయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన పెన్షన్ పంపిణీ ప్రారంభం కానుంది. జనవరి 3వ తేదీన రాజమండ్రిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాల్గొంటారు. లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. ప్రతిపక్షాలు పెన్షన్ లు కోత వేసేందుకు లబ్దిదారులను తగ్గించే ప్రయత్నాలను చేస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నాయి. వీటి పైన స్పందించిన ముఖ్యమంత్రి ప్రతీ ఆరు నెలలకోసారి నిర్వహించే సర్వే ప్రక్రియ మాత్రమే సాగుతోందని చెప్పుకొచ్చారు. పెన్షన్లు పెరగటమే కానీ, తగ్గించే పరిస్థితి లేదన్నారు. జగన్ మనసు ఎరిగిన వారెవరూ వాటిని నమ్మరని చెప్పారు. టీడీపీ హయాంలో రూ 400 కోట్ల మేర పెన్షన్ బిల్లు ఉంటే, ఇప్పుడు ప్రతీ నెలా రూ 1700 కోట్ల మేర పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు.

కోతలు కాదు..పెరిగిన పెన్షన్లు ప్రతీ ఏటా రూ 250 చొప్పున

(మిగతా 2లో)

## మాజీ పోప్ బెనెడిక్ట్ అస్తమయం



రోమన్ క్యాథలిక్కుల మత గురువు మాజీ పోప్ బెనెడిక్ట్ కన్నుమూశారు. ఆయన మృతి చెందినట్లు వాటికన్ సిటీ ఒక ప్రకటనలో తెలిపింది. బెనెడిక్ట్ వయసు 95 సంవత్సరాలు. కొన్ని రోజులుగా బెనెడిక్ట్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. హృద్రోగ సమస్యతో పాటు ఇతర వ్యాధులకు కూడా చికిత్స తీసుకుంటున్నారు. తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. అయితే ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఈ ఉదయం 9.30 గంటలకు ప్రాణాలు వదిలినట్లు వాటికన్ సిటీ ప్రతినిధులు వెల్లడించారు. జనవరి 2 నుంచి సెయింట్ పీటర్స్ బేసిలికా వద్ద పోప్ భౌతికకాయాన్ని ఉంచుతామని తెలిపారు. పోప్ బెనెడిక్ట్ అంత్యక్రియలకు సంబంధించిన వివరాలను మరికొన్ని గంటల్లో ప్రకటిస్తామని చెప్పారు.

## ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు




**అమరావతి:** ఏపీలో పలువురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1993 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు ఐపీఎస్ అధికారులకు డీజీపీ ర్యాంకులు ప్రకటించింది. మహేశ్ దీక్షిత్, అమిత్‌గార్గ్, పీ.వీ సునీల్‌కుమార్‌కు డీజీపీ హెూదా కల్పించింది. ప్రస్తుతం మహేశ్ దీక్షిత్, అమిత్‌గార్గ్ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు.మహేశ్ చంద్ర లడ్హాకు ఏడీజీగా పదోన్నతి కల్పించారు. శ్యామ్ సుందర్, త్రివిక్రమ వర్మ, పాలరాజుకు ఐజీలుగా, కోయ ప్రవీణ్, భాస్కర్ భూషణ్, అమ్మిరెడ్డికి డీఐజీలుగా పదోన్నతులు కల్పించారు. దీపికా పాటిల్, కృష్ణారావు, అమిత్ బర్దార్‌కు జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్‌గా పదోన్నతులు కల్పించారు.



## (మొదటి పేజీ తరువాయిలు)

### నగరాభివృద్ధిలో జర్నలిస్టుల సహకారం మరువలేనిది

సహకారం తోనే ఆయా కార్య క్రమాలు విజయ వంతం చేయ గలుగు తున్నా మన్నారు. సభ్యులకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి వీరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాలలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించా యి. కార్య క్రమంలో ఫోరమ్ కార్య వర్గ సభ్యులు బిరోతి ఈశ్వర్ రావు, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, పి. వరలక్ష్మి, దొండ గిరిబాబు, డేవిడ్, శేఖర మంత్రి,తదితరులు పాల్గొన్నారు.

### ఆధునీకరించిన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ లాబరేటరీ ప్రారంభం

ఆసక్తి, జిజ్ఞాస కలిగించడానికి ఉపయుక్తంగా ఈ ప్రయోగశాలలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకట రావు, ఐటి విభాగాధిపతి ఆచార్య కుంజం నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### భారత్ లో కరోనా కొత్త వేరియంట్- గుజరాత్ లో తొలి కేసు

కొవిడ్ ఎక్స్ బీబీ 1.5 వేరియంట్ మానవ వ్యాధినిరోధక వ్యవస్థను ఏమార్చే సామర్థ్యం గలదని హెచ్చరించారు. కాగా, ఈ నయా వేరియంట్ ను గుర్తించిన 17 రోజుల వ్యవధిలోనే ఇది చాలామందికి వ్యాపించింది. ఒకప్పుడు కరోనా వైరస్ ను చైనా ఎలా దాచిపెట్టిందో, ఈ కొత్త వేరియంట్ ను అమెరికా కూడా దాచిపెట్టిందని ఎరిక్ ఫీగల్ డింగ్ ఆరోపించారు.

అమెరికాలో అక్టోబరులోనే ఇది వెలుగుచూసిందని, ఇప్పుడిది అమెరికా నగరాల్లో వేగంగా ప్రబలుతోందని వివరించారు. ఒమిక్రాన్ తో పోల్చితే ఇది భిన్నంగా ఉన్నందున దీనిపై ప్రభుత్వానికి అవగాహన లోపించిందని, ప్రజలను కూడా సరిగా హెచ్చరించలేకపోయిందని విమర్శించారు.

### నేటి నుండి రూ. 250 పెరగనున్న పింఛన్

పెంచుకుంటూ పోతూ.. 2024 జనవరికి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రూ 3,000కు పెన్షన్ చేరనుంది. ఇప్పుడు ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ...రాజకీయంగా విమర్శలు చేస్తున్న ప్రత్యర్థి పార్టీలకు సీఎం జగన్ తన నిర్ణయం ద్వారా సమాధానం చెప్పారని వైసీపీ నేతలు విశ్లేషిస్తున్నారు. మేనిఫెస్టోలో మిగిలిన హామీల పైన ప్రభుత్వం ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో మేనిఫెస్టోలో చెప్పని మరిన్ని అంశాల పైన ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉందని తెలుస్తోంది.






**పంచాంగం**

ఆదివారం 01-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : శు. దశమి సా. 06.33
నక్షత్రం : భరణి మ. 12.48
వర్జ్యం : ఉ. 08.38 ల 10.18 వ




# గోవధపై న్యాయస్థానంలో వాదనలు

గోవధ పై సుప్రీంకోర్టులో జరిగిన వాద ప్రతివాదనలు ప్రతి ఒక్కరు చదవి ఇతరులకు తెలియజేయండి

ఈ కేసులో చాలా పేరు ప్రతిష్టలున్న న్యాయవాదులు శ్రీ సోలి సోరాబ్జీ, ఫీజు 20 లక్షలు, శ్రీ కపిల్ సిబాల్ 22 లక్షలు, శ్రీ మహేష్ జీత్మలానీ 35 లక్షల దాకా తీసుకుని వీరంతా గోమాంస వ్యాపారుల తరఫున కేసును వాదించారు.

ఇక మన శ్రీ రాజీవ్ భాయికు న్యాయవాదిని పెట్టుకునడానికి తగినంత డబ్బులేదని కోర్టుకు విన్నవించిన తరువాత " కోర్టు మీకు న్యాయ సహాయం ఇస్తే ?" అని అడిగినప్పుడు " అది సంతోషమే కానీ, కేసు మేమే వాదించేందుకు అనుమతించాలని" శ్రీ రాజీవ్ భాయి కోరారు. కోర్టు అలా అనుమతిస్తునే, శ్రీ %వీ జు% ఎస్కురి అనే న్యాయవాదిని ఈ కేసులో న్యాయ సహాయం కోసం నియమించడంతో కేసు కొనసాగింది.

ఇక గోమాంస వ్యాపారుల వాదనలు చూద్దాం.

**1వ వాదన:** గోవును రక్షించి ప్రయోజనం ఏమీ లేదు. గోమాంసం ఎగుమతితో మన భారత ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.

**2వ వాదన:** గోవులకు తగినంత గ్రాసం ఈ దేశంలో లేక ఆకలితో చచ్చేకన్నా వాటిని చంపటం మంచిది.

**3వ వాదన:** మనదేశంలో మనుష్యులకే చోటులేదు. పశువులను ఎలా వసతి ఇస్తాం.

**4వ వాదన:** మనకు అత్యంత విదేశీ మారక ద్రవ్యం మాంసాహార ఎగుమతల వలన వస్తుంది.

**5వ వాదన:** మాంసాహారం తినడం మతపరమైన హక్కు.

ముస్లీం మతంలోని "ఎక్కువ గో హింసకు పాల్పడే ఖురేషీ" అనే వర్గంవారు ఈ వ్యర్థ వాదనలు చేసారు.

ఈ వ్యర్థ వాదనలన్నిటికీ శ్రీ రాజీవ్ భాయి అత్యంత సహనంతో, అన్ని గణాంకాలను కోర్టు వారి ముందుంచారు.

శ్రీ రాజీవ్ భాయి సమాధానాలు చూద్దాం.

ఒక ఆరోగ్యంగా ఉన్న గోవు 3 నుండి 3.5 క్వింటాళ్ల బరువుంటుంది. దానిని చంపితే షుమారు 70 కిలోల మాంసం వస్తుంది. కిలోకి 50 రూపాయల చొప్పున మాంసం ఎగుమతి వలన లభించే డబ్బు రూ. 3,500/-. ఆవు రక్తానికి లభించే రొక్కం రూ.1500/- నుండి రూ.2000 వరకు. ఇక 30-35 కిలోల ఎముకలకు లభించే రొక్కం 1,000 నుండి 1,200/- . ఏతావాతా ఒక గోవును చంపి వీరు దేశానికి కానీ, వారి స్వార్థానికి గానీ, సంపాదించే మొత్తం డబ్బు రూ.7000/-

ఒక ఆరోగ్యమైన గోవు రోజుకి 10కిలోల గోమయం,( ఆవుపేడ ), 3 లీటర్ల గోమూత్రం ఇస్తుంది. ఒక కిలో గోమయం తో 33 కిలోల ఎరువు తయారవుతుంది. దీనినే మనం సేంద్రీయ ఎరువు అంటాము. శ్రీ రాజీవ్ భాయి ఇలా చెపుతూంటే కోర్టు వారు " ఇది ఎలా సాధ్యం " అని అడిగారు. ఆయన తన వాదనను నిరూపించటానికి ధర్మాసనం ఒప్పుకున్న తరువాత కోర్టువారి ముందు శ్రీ రాజీవ్ భాయి ఒక కిలో గోమయంతో 33 కిలోల సేంద్రీయ ఎరువును తయారుచేసి కోర్టుకు సమర్పించారు. %× = జ% శాస్త్రవేత్తలు గోమయంతో చేసిన ఎరువును పరీక్షించి అత్యుత్తమ సేంద్రీయ ఎరువుగా ప్రకటించారు. ఈ సేంద్రీయ ఎరువు భూమికి కావల్సిన 18 సూక్ష్మపోషకాలు అందిస్తుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. ఈ సూక్ష్మపోషకాలలో సాగుచేసే క్షేత్రానికి కావలసిన మాంగనీసు, ఫాస్ఫేట్, పొటాషియం, కాల్షియం, ఐరన్, కొబాల్ట్, సిలికాన్, మొదలైనవన్నీ ఉన్నాయని నిర్ధారించారు. రసాయినిక ఎరువులలో కేవలం 3 ఖనిజాలు మాత్రమే ఉంటాయి. కాబట్టి గోమయం ద్వారా తయారైన, సేంద్రీయ ఎరువు రసాయన ఎరువులకన్నా 10 రెట్లు గుణవర్ధకమైనది అని శ్రీ రాజీవ్ భాయి తన వాదనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వాదనతో అంగీకరించింది.

రాజీవ్ భాయి కోర్టుకి అభ్యంతరం లేకపోతే, తన ఊరు వచ్చి, గత 15 సంవత్సరాలుగా తాను, తన కుటుంబ సభ్యులు ఒక కిలో గోవుపేడ నుండి, 33 కిలోల సేంద్రీయ ఎరువులు ఎలా చేస్తున్నారొ, చూడమని ఆహ్వానించారు.

తన వాదనలో శ్రీ రాజీవ్ భాయి ఒక కిలో సేంద్రీయ ఎరువు అంతర్జాతీయ విపణిలో 6 రూపాయలు (ఇది అతి తక్కువ ధర), అనుకుంటే, ఒక రోజుకు గోమాత రూ.1,800/- నుండి రూ.2,000/- దాకా ఆదాయం తెచ్చి పెడుతుంది. (33 కిలోల ఆవు పేడ నుండి 330 కిలోల సేంద్రీయ ఎరువు తయారు అవుతుంది కదా! 330 %ఞ =౦%.6/-). పైగా ఈ గోవుల కు ఆదివారం సెలవులు కానీ లేవు కదా! ఈ లెక్కన గోమాత వలన ఒక సంవత్సరములో అంటే 365 రోజులలో వచ్చే ఆదాయం 1800 %౬ 365ా =౦%.6,57,000/- ఇదంతా గోమయము వలన అంటే "ఆవు పేడ" వలన వచ్చే ఆదాయం.

రాజీవ్ భాయి ఇచ్చిన గణాంకాల ప్రకారం రమారమి 20 సంవత్సరాలు జీవించే గోమాత వలన వచ్చే ఆదాయం దాదాపు 1 కోటి 31 లక్షల 40వేలు రూపాయలు దాటిపోవడం చూచి ఆశ్చర్యం చెందారు.

వేల సంవత్సరాల పూర్వం నుండి గోమయంలో "లక్ష్మి" నివసిస్తుందని మన పూర్వీకులు ఎందుకు భావించారో శ్రీ రాజీవ్ భాయి సశాస్త్రీయంగా సుప్రీంకోర్టులో గణాంకాల ద్వారా నిరూపించారు.

ఇది హేళన చేసిన వారికి చెంపపెట్టు. "మెకాలే" చదువులు వంట బట్టించుకున్న వారు ఎన్నో ఏళ్ళుగా మన "గోమయం లో "లక్ష్మి" నివాసముంటుంది అంటే, వీళ్ళు మూరు?లు, వీళ్ళ సంస్కృతి ఇంతే, వీళ్ళు ఇలాగే మోసపూరిత మాటలు చెబుతారని నవ్విన వారు నోళ్ళు వెళ్ళబెట్టారు.

ఇక "గోమూత్రము" పై శ్రీ రాజీవ్ భాయి గారి వివరణ - "ఒక గోవు రోజుకి 2 లేక 2.25 లీటర్ల గోమూత్రం ఇస్తుంది. ఇది అనేకరకాల వ్యాధులకు, మధుమేహం, క్షయ, కీళ్ళ వాతం, కీళ్ళకు సంబంధించిన అన్ని రోగాలు, ఎముకల మూలుగ కు సంబంధించిన వ్యాధులు మొదలైన 48 రకాలైన రోగాలన్నీ సమూలంగా నిర్మూలించ గలదని ఆ గోమూత్రం ద్వారా తయారు చేసిన ఆయుర్వేద మందులు, తెలుపు తున్నాయి. (చరక మహర్షి తన సంహిత లో గోమూత్రము ఉపయోగాలన్నీ ఎంతో వివరంగా చెప్పారు)".

ఒక లీటరు గోమూత్రం భారతీయ విపణీ లో రూ.500/-లు గా ఉన్నది. అంతర్జాతీయ విపణిలో ఈ రేటు ఇంకా ఎక్కువ ఉన్నది. అమెరికాలో గోమూత్రం "పేటెంటు" కూడా చెయ్యబడింది. గోమూత్రానికి 3 పేటెంట్లు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వం గోమూత్రాన్ని భారతదేశము నుండి దిగుమతి చేసుకుని, కాన్సర్ కు, మధుమేహానికి మందులు తయారు చేస్తున్నది.

అమెరికాకు ఎగుమతి చేసే గోమూత్రపు రేటు ప్రస్తుతం (వాదనలు జరిగేటప్పుడు) ఒక లీటరు రూ.1,200/- నుండి రూ.1,300 దాకా ఉన్నది. ఆ లెక్కన గోమూత్రం వలన ఆదాయం రోజుకు రూ.3,000/- , వార్షిక ఆదాయం రూ.3000/- %౬% 365ా రూ.10,95,000/- , ఒక గోవు తన జీవిత కాలమైన 20 సంవత్సరాలలో కేవలం గోమూత్రం మీద ఇచ్చే ఆదాయం 3000%౬365౬%20ా 2,19,00,00 (అక్షరాల 2 కోట్ల 19 లక్షల రూపాయలు) గోమూత్రము వలన కోట్ల ఆదాయం.

ఇదే గోమయం "మిథైన్" అనే వాయువు ఉత్పత్తి చేస్తుంది. దీనిని మనం మన వంటగదిలో వంటకి వాడుకోవచ్చును. మన ద్విచక్ర వాహనాలను, మన కార్లు కూడా ఈ వాయువును తో నడుపుకోవచ్చును.

ఈ వాదన ధర్మాసనంలోని ఒక జడ్జీ నమ్మలేక పోయారు. అప్పుడు శ్రీ రాజీవ్ భాయి "మీరు అనుమతిస్తే, మీ కారుకు మిథైన్ గాస్ సిలిండర్ అమరుస్తాను. మీ కారు మీరే డ్రైవ్ చేసి మీరే పరీక్షించండి". అని తన వాదన పటిమ చూపించారు. ఆ న్యాయాధీశుడు అనుమతించి, తన కారును 3 నెలలు మిథైన్ వాయువుతో నడిపారు. తన కారుకు కిలో మీటరుకు 50నుండి 60 పైసల కంటే ఎక్కువ ఖర్చు కాకుండా చూచి ఆయన నివ్వెర పోయాడు. అంతకు ముందు ఆయన కిలోమీటరు డీజల్ కు 40 రూపాయలు ఖర్చు చేశారు. పైగా డీజల్ లాగా పొగ లేదు. శబ్ద, వాతావరణ కాలుష్యాలు అసలే లేవు.

ఆ జడ్జీ సంతృప్తి చెందాడు. శ్రీ రాజీవ్ భాయి చెప్పినది వాస్తవమని ఒప్పుకున్నారు.

రోజు వచ్చే 10 కిలోల గోవు పేడతో ఎంత మిథైన్ వాయువు తయారవుతుందో, అది 20 సంవత్సరాలలో ఎంత దేశానికి పొదుపు చేస్తుందో చెప్పి ధర్మాసనంకు తన గణాంకాలు సమర్పించారు.

దేశంలో ఉన్న 17 కోట్ల గోవుల వలన దాదాపు 1 లక్ష 32 వేల కోట్ల ధనం పొదుపు అవుతుంది. మన రవాణా మొత్తం మిథైన్ ఆధారితమైతే, అరబ్ దేశాల నుండి మనము పెట్రోల్ గానీ, డీసెల్ గానీ, దిగుమతి చేసుకోనక్కర లేదు. మన విదేశీ మారక ద్రవ్యం ఖర్చు పెట్టనక్కర్లేదు. మన రూపాయి అంతర్జాతీయంగా బలపడుతుంది. ఇది గోవు వల్లనే సాధ్యం.

ఈ వాదన విని సుప్రీం కోర్టు ధర్మాసనం నిర్ఘాంతపోయి, శ్రీ రాజీవ్ భాయి ఇచ్చిన గణాంకాలు అన్నీ శ్రద్ధగా పరిశీలించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం శ్రీ రాజీవ్ భాయి చెప్పిన వాదనలో "సత్యాన్ని గ్రహించి, " గో సంరక్షణ" వలన దేశానికి ఆర్థికంగా, భారత దేశానికి ఆర్థికపుష్టి లభించగలదని అంగీకరించారు.

సుప్రీంకోర్టు శ్రీ రాజీవ్ భాయి వాదనలను అంగీకరించే సరికి, గో హంతకుల తల బొప్పికట్టి, దిక్కుతోచలేదు. కేసు వారి చేతుల్లో నుండి జారిపోతోందని గ్రహించారు. ఎందుకంటే వారు గోవు రూ.7,000/- వేల కంటే ఆదాయం ఇవ్వదని అంతకు ముందే కోర్టుకు చెప్పారు. ఇప్పుడు శ్రీ రాజీవ్ భాయి, గోమాత కోట్ల రూపాయాలు ఆర్జించి పెడుతుంది అని ఋజువు చేశారు.

అప్పుడు గోహంతకులు "గోమాసం తినడం ఇస్లాం మత పరమైన హక్కు" అనే వాదన లేవదీశారు. శ్రీ రాజీవ్ భాయి" అయితే, ఎంతమంది ఇస్లాం పాలకులు ఈ మత పరమైన హక్కును వాడుకున్నారు? ఈ మత పరమైన హక్కు చెప్పే ఇస్లాం గ్రంధాలు ఏమిటీ" అనే ప్రశ్నలు కోర్టు పరిశీలించాలి అని కోరారు.

అప్పుడు సుప్రీంకోర్టు ఈ అంశాలు పరిశీలించడానికి ఒక విచారణ కమిటీ వేశారు. ఆ కమిటీ కి ఈ అంశాలను కూలంకషంగా పరిశీలించాలని ఆదేశించారు". ఇస్లాం పాలకులు, మతగ్రంధాలు గో మాంసం తినడంపై ఏమి చెప్పాయి ? ఆ హక్కనేది ఉన్నదో లేదో తేల్చి చెప్పమని ఈ కమిటీని ఆదేశించారు.

ఈ కమిటీ చారిత్రాత్మక పత్రాలను శోధించి, తేల్చి చెప్పినది.

"ఇస్లాం పాలకులు ఎవరూ గోవధను సమర్థించలేదు. నిజానికి కొంతమంది పాలకులు గోవధకు వ్యతిరేకంగా చట్టాలు కూడా చేశారు. వారిలో ప్రథముడు "బాబర్" ఆయన తన "బాబర్ నామా"లో గోవధ నేరమని, అలాంటి నేరం తను చనిపోయినా ఈ దేశంలో జరగకూడదు అని వ్రాసి, తను చేసిన చట్టం కొనసాగాలని పేర్కొన్నాడు. ఆయన సంతతి వారంతా, హుమాయున్ అదే చట్టం కొనసాగించారు. చివరకు హిందూ సంప్రదాయాలను క్రూరంగా అణచివేసిన ఔరంగజేబ్ కూడా ఈ గోవధని వ్యతిరేకిస్తూ, తన పూర్వీకులు చేసిన చట్టాన్ని కొనసాగించాడు.

ఇక్కడ దక్షిణాపథంలో టిప్పుసుల్తాన్ తండ్రి, హైదర్ ఆలీ గోమాతను వధ చేసేవాడు కనపడితే "వాడి తలకాయ నరకమన్నాడు". చాలామంది ఈ శిక్షలో బలయ్యారు. టిప్పు సుల్తాన్ రాజు కాగానే, ఈ చట్టాన్ని కాస్త మార్చి, గోవధకు పాల్పడిన వారి" చేతులు నరకమన్నాడు".

సుప్రీకోర్టు నియమించిన కమిటీ ఇలా తన రిపోర్ట్ సమర్పించగానే, శ్రీ రాజీవ్ భాయి, వాదనకు మరింత పుష్టి వచ్చింది.

"గోవధ ఇస్లాం మత హక్కు అయితే, ఇస్లాం శిరసాదాల్చి పాలించిన చక్రవర్తులు బాబర్, హుమాయున్, చివరకు ఔరంగజేబ్ గోవధ కు వ్యతిరేకంగా చట్టాలను చేసి, ఎలా కొనసాగించారు" అని సూటిగా ప్రశ్నించారు.

తరువాత శ్రీ రాజీవ్ భాయి తన అత్యంత కీలక వాదన మొదలు పెట్టారు. సుప్రీకోర్టు అనుమతితో పవిత్ర ఖురాన్, హదీద్, మిగతా ఇస్లాం పవిత్ర గ్రంధాలు గోవధ గురించి ఏమి చెప్పాయో పరిశీలించమని కోరారు. ఏ ఇస్లాం గ్రంధము కూడా గోవధ ను సమర్థించలేదు. సరికదా, హదీద్ లు, "గోవును రక్షించమని, అవి మిమ్మల్ని రక్షిస్తాయి" అని పేర్కొన్నాయి. మహమ్మద్ ప్రవక్త గోవు అమాయక ప్రాణి అని , పత్రివారు దానిపట్ల దయగలిగి ఉండాలని ప్రభోదించారు. మహమ్మద్ ప్రవక్త ప్రవచనములో " గోవును వధించిన వాడికి నరకంలో కూడా స్థానం లేదు " అని చెప్పారు.

తన వాదనను ముగిస్తూ, శ్రీ రాజీవ్ భాయి, పవిత్ర ఖురాన్, మహమ్మద్ ప్రవక్త, హదీద్ లు, గోవధను వ్యతిరేకిస్తుంటే, గోవధ ఇస్లాం మతహక్కు ఎలా అవుతుంది. ఈ మాంసాహారులను, మక్కా, మదీనాలలో ఏదైనా పుస్తకంలో గోవధ చెయ్యమని ఉన్నదేమో చూడమని చెప్పండి. అలా ఉన్నదని నాకు తెలియదు. ముస్లిం మత పెద్దలకు తెలియదు." అని ముగించారు.

గోహంతకులు మాన్పడిపోయారు. సుప్రీకోర్టు మాంసాహారులను, పదే పదే అడిగింది. వారు ఇస్లాంలో గోవధ చెయ్యమని చూపెట్టలేక పోయారు.

సుప్రీంకోర్టు రాజ్యంగ ధర్మాసనం ఈ అత్యంత కీలకమైన కేసులో 26 అక్టోబర్ 2005 న తన తీర్పును ప్రకటించింది.

ఈ తీర్పును మీరు సుప్రీకోర్టు వెబ్సైటు లో చూడవచ్చును.

తన 66 పేజీల తీర్పుతో సుప్రీంకోర్టు ఒక చరిత్ర సృష్టించింది తన తీర్పులో ఇలా పేర్కొంది.

"గోవధ రాజ్యాంగ రీత్యా, మతపరంగా కూడా పాపం. ప్రతి పౌరుడు, ప్రభుత్వము, గోవును రక్షించడం రాజ్యాంగ ధర్మముగా భావించాలి.

మనం మన రాజ్యాంగంలో, "రాజ్యాంగ ప్రకారం నడచుకుంటామని, మన జాతీయ పతాకాన్ని గౌరవిస్తామని, మన స్వాతంత్ర్య సమరయోధులను గౌరవిస్తామని, మన సారభౌమత్వాన్ని రక్షించుకుంటూ, మన ఐకమత్యాన్ని పాటిస్తూ, ఈ దేశ సమగ్రతను పటిష్టంగా చెయ్యాలని రాజ్యాంగం వ్రాసుకున్నాం. లిఇప్పుడు దానిలో గోసంరక్షణ కూడా చేరింది."లి

సుప్రీంకోర్టు తన తీర్పులో " 34 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అన్నీ గో సంరక్షణ చర్యలు చేపట్టాలి. దీనికి ప్రతి ముఖ్యమంత్రి, గవర్నర్, ముఖ్య కార్యదర్శి బాధ్యత వహించాలి" అని స్పష్టంగా పేర్కొన్నది.

శ్రీ మంగళ్ పాండే గోసంరక్షణ కోసం గోవు కొవ్వుతో తయారు చేసిన తుపాకీగుండును నోటిలో పెట్టుకోవడం సహించక, ఒక బ్రిటీషు ఆఫీసర్ ను కాల్చి చంపాడు. ఈ ఘటన మన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి దారి తీసి, గో సంరక్షణ ప్రారంభమైంది. శ్రీ మంగళ్ పాండే చేసిన త్యాగాలను మరిస్తే, మనం కృతఘ్నులుగా మిగిలిపోతాం.

గో సంరక్షణ ప్రతి భారతీయుని కర్తవ్యం. అది రాజ్యాంగబద్ధమైనది. ఎక్కడైనా ఈ తప్పు జరిగితే ఆ తప్పు అడ్డుకోవడం నేరం కాదు.

వందే గోమాతరం! భారత జాతి యావత్తూ మాత "శ్రీలక్ష్మి "యే !!

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండల కేంద్రం లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం లో 8 వతరగతి విద్యార్థులకు ట్యాబులు అందచేసిన కొమరాడ ఎమ్ ఆర్ ఓ రాధకృష్ణ ఈ సందర్బంగా ఎమ్ ఆర్ ఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల ఉజ్వల భవితకు విశేష కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డిఅని అన్నారు.బైజ్యూస్ ట్యాబ్లు అందుకున్న అందుకున్న విద్యార్థులు పెద్ద యెత్తున థ్యాంక్యూ జగన్ మామా, థ్యాంక్యూ అని నినాదాలు చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేసిన విద్యార్థలు విద్యార్థులు తమ యొక్క కన్న తల్లీ దండ్రులు ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు అంతా జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలంటే అందుకు విద్య ఒక్కటే ప్రధాన ఆస్థి అని గట్టిగా నమ్మి ఆ దిశగా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ఏ రాష్ట్రంలోను లేని విధంగా 55,000 కోట్లకు పైగా ఇంతవరకు నిధులు వెచ్చించి అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా కానుక, జగనన్న విద్యా దేవెన, జగనన్న వసతి దీవెన వంటి వినూత్న పథకాలను అమలు చేసి విద్యార్థుల తలరాతలు మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న విద్యా దార్శినికులు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పాఠశాలలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందచేసే బైజ్యూస్ సాఫ్ట్వేర్ తో కూడిన ట్యాబ్లను పంపిణీ చేసే కార్యక్రమంలో ముఖ్య అతిది గా పాల్గొనీ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశంఅని ఎమ్ ఆర్ ఓ తెలియచేయడం జరిగినది.

## నగర బీసీ సెల్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): నూతన సంవత్సరం 2023 పురస్కరించుకొని రాష్ట్ర బీసీ కార్యాలయంలోనగర బీసీ అధ్యక్షులు సత్యాల సాగరిక ఆధ్వర్యంలో విశాఖ బీసీ మహిళా నాయకురాలు కలిసి సీఎం వై యస్ జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర బీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## చొక్కపువాని వలసలో దాహం కేకలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం సంగంవలస పంచాయతీ చొక్కపువాని వలసలో దాహం కేకలు వినబడుతున్నాయి. ఈ మేరకు సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టి ఆధ్వర్యంలో ఆ గ్రామ మహిళలు కాళీబిందులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అపార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంగం మీడియా ముఖంగా మాట్లాడుతూ చొక్కపువాని వలస గ్రామంలో మంచినీటి పైపులైన్లు, మంచి నీటి ట్యాంక్ అలంకరణకే తప్ప ప్రజల దాహం తీర్చడం లేదని ఆరోపించారు. రెండు సంవత్సరాలుగా గ్రామంలో ఇదే దుస్థితి అని మండిపడ్డారు. ఫలితంగా ప్రజలు చేతిపంపులు, నూతులు బావిలు మీద ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. ఇక వేసివి కాలంలో అయితే తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజాప్రతినిధులు ఓట్లు కోసం వస్తారే తప్ప సమస్యలను మాత్రం పెడ చెవిని పెడుతున్నారని మూడు రోజుల్లో సమస్యపరిష్కరించని యెడల సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు.

## ఎన్.ఏ.ఓ.బి ఎస్.డి.సి గా జ్ఞాన వేణి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జి విభాగం పర్యవేక్షకులుగా పనిచేస్తూ పదోన్నతి పొందిన జ్ఞాన వేణి అనకాపల్లిలో గల నావల్ ఆల్టర్నేటివ్ ఆపరేషన్స్ బేస్ (ఎన్.ఏ.ఓ.బి) ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ గా బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శని వారం విధుల నుండి రిలీవ్ అయ్యారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావును మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఆది వారం నూతన పదవిలో చేరనున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై విజిలెన్స్ తనిఖీలు



కాకినాడ, (విశాఖ సమాచారమ్): విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ డా. ఎస్. బి. బాగ్చి, ఐ.పి.ఎస్., వారి ఆదేశాల మేరకు ఎస్.పి. పి.వి.రవి కుమార్, ఐ.పి.ఎస్., గారి ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు మూడు బృందాములుగా ఏర్పడి రాజమహేంద్రవరం యూనిట్ పరిధి లోని తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలంలోని వాడపల్లి గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లి, కాకినాడ జిల్లాలోని ఏలేశ్వరం మండలంలోని పెద్దనాపల్లి గ్రామము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దనాపల్లి మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల మూరు మండలంలోని చెముడులంక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెముడులంక లను ఆకస్మిక ముగా తనిఖీ చేసి సదరు పాఠశాలలలో విద్యార్థుల హాజరు నమోదు, జగనన్న విద్యా కానుక పథకం క్రింద విద్యార్థిని మరియు విద్యార్ధులకు అందచేయు చున్న కిట్ల పంపిణీ మరియు నాణ్యత మరియు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా మధ్యాహ్న భోజన పథకం క్రింద విద్యార్ధులకు అందచేయుచున్న అహారపధార్ధములు యొక్క నాణ్యత ప్రమాణాలు, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, మరియు వారికి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అహారపధార్ధములు తయారుచేయుచున్నారా లేదా మరియు పాఠశాల నందలి మరుగుదొడ్ల నిర్వహణ మరియు పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశములపై తనిఖీలు నిర్వహించమని దినిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించబోతున్నట్లు ఎస్.పి. పి.వి.రవి కుమార్, ఐ.పి.ఎస్., తెలియచేశారు. ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, శ్రీనివాసరెడ్డి , రమేష్, తహశీల్దార్ విజయకుమార్, వ్యవసాయ అధికారి, భార్గవ మహేష్, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ మరియు హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్స్ పల్లి, ఈశ్వరరావు, లోవరాజు మరియు వీరబాబు లు పాల్గొన్నారు.

## గోవిందనామంతో మార్మోగిన పల్లెలు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని రమణయ్యపేట శనివారం ఉదయం గ్రామంలో జరిగిన మేలుకొలుపు లో భాగంగా గ్రామ సంకీర్తన కార్యక్రమం ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి ప్రధాన అర్చకులు వరప్రసాదచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెలోనూ హిందూ ధర్మ వ్యాప్తికి ఈ మేలుకొలుపు కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు.అనాదికాలంగా హిందూ ధర్మం పైన అనేక మతపరమైన దాడులు జరిగినప్పటికీ నిలదొక్కుకుని స్థిరస్థాయిగా నిల్వ కలిగిన ధర్మము హిందూధర్మం అని ఇటువంటి ధర్మానికి పల్లెలే పట్టుకొమ్మలని ఆయన తెలిపారు.

ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో జరిగే ఈ మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి ఆలయం చుట్టుపక్కల గల గ్రామాలలో స్వయంగా తాము కూడా పాల్గొనడం జరుగుతుందని తద్వారా కార్యక్రమం నిర్వాహకులకు మరింత ఉత్సాహం స్ఫూర్తి లభిస్తుందనే ఉద్దేశంతో ప్రతి గ్రామ సందర్శించడం జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉపమాక దేవస్థానం అర్చక స్వాములు వెంకట శేషాచార్యులు నందూరి వెంకట రాజగోపాల్ ఆచార్యులు ఉపమా గ్రామానికి చెందిన సిద్ధాంతి గోర్స అప్పల చారి రేబాక ఎంపీటీసీ కాసుబాబు రమణయ్యపేట భక్తులు కంఠం సోమన్నదొర,కసిరెడ్డి రాజా కర్రి బాలాజీ బాలం శివకృష్ణ వీర్ల వీరబాబు ,నానాజీ గ్రామ మహిళ భజన బృందం పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సఖి గ్రూపుల్లో కొత్తగా పెళ్ళైన జంటలు



విజయనగరం: బాలికల, మహిళల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసిన సఖి గ్రూపులు మంచి ఫలితాలనిస్తున్నాయని, మరింత చురుగ్గా పనిచేసేలా శాఖల మధ్య సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు కలెక్టర్ సూచించారు. కొత్తగా పెళ్ళైన జంటలతో ప్రత్యేకంగా గ్రూప్ లను ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ గ్రూప్ సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి గర్భం దాల్చడం, బిడ్డలను కనడం పై ముందస్తు అవగహన కలిగించాలని తెలిపారు. గర్భం దాల్చిన నుండి ప్రతి నెల స్కానింగ్ చేయిస్తే బిడ్డకు అనారోగ్యమని, 9 నెలల్లో మూడు సార్లు మాత్రమే స్కానింగ్ జరపాలని, అవసరమైతే వైద్యులే సలహా ఇస్తారనే అంశాలను అర్ధం అయ్యేలా తెలపలన్నారు. తల్లి పాల విశిష్టత, ఉత్తమ ఆహార పద్ధతులు, పౌష్టికాహారం పై సలహాలు వంటివి తెలియజేయాలన్నారు. నొప్పులను తట్టుకొని కనాలని , సిజారిన్ కు తొందరపడి వెళ్లకూడదని అందు వలన శాశ్వత ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అవగాహన కలిగించాలన్నారు. ఎర్లీ మేరేజెస్ ను ఆపాలని, 10 వ తరగతి పాస్ అయిన ప్రతి బాలిక ఇంటర్మీడియాట్ లో చేరాలని న్నారు.

శనివారం కలెక్టర్ సూర్య కుమారి ఛాంబర్ నుండి టీం కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేకాదికరులతో మాట్లాడి సఖి సమావేశాల ఫీడ్ బ్యాక్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి 4 వ శనివారం మండల స్థాయి లో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యం లో సఖి సమావేశం జరగాలని, ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులంతా హాజరు కావాలని, అదే విధంగా ప్రజా ప్రతినిధులను, ప్రజలను కూడా ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో అంగన్వాడీ పని తీరు, అండర్ వెయిట్ పిల్లలు, హెచ్.బి తక్కువగా ఉన్నవారి గురించి చర్చించి వారికీ పౌష్టికాహారాన్ని ఎలా అందించాలనే అంశాల పై తగు సలహాలను అందించాలని తెలిపరు. ముఖ్యంగా ఏ.ఎన్.ఎం లు , మహిళా పోలీస్ లు చురుకుగా పని చేయాలన్నారు.

ప్రత్యేకాధికారుల పర్యటనలో పాఠశాలల లో, అంగన్వాడీ లలో అమలు చేస్తున్న మెనూ ను తనిఖీ చేయాలనీ, ప్రతి స్కూల్ లోనుహ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని అమలు జరిగేల చూడాలని తెలిపారు. ఇటీవల 8 వ తరగతి పిల్లలకు టాబ్స్ ఇవ్వడం జరిగిందని, వాటి వినియోగం తనిఖీ చేసి పై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా. అశోక్ కుమార్, డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంత కుమారి, మెప్మ పి.డి సుధాకర్ రావు, డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి , ప్రత్యేకాధికారులు పద్మావతి, అరుణ కుమారి, డా. రమణ తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో ఫోటో గ్రాఫర్ల నూతన సంఘం ఏర్పాటు




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా లో నూతన ఫోటో గ్రాఫర్, వీడియో గ్రాఫర్ సంక్షేమం కోసం సంఘాన్ని శనివారం ప్రధాన కేంద్రం పార్వతీపురం సాయిస్ ప్యాలెస్ లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. పార్వతీపురం సాయిష్ పేలాస్ లో ఎన్నుకోవడం జరిగింది.ప్రెసిడెంట్ గా అధికారి రామ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా బాలాజీ శ్రీను సెక్రటరీ గా గొడబ సురేష్ జనరల్ సెక్రటరీ గా గంటా శ్రావణ్ కుమార్ ట్రెజరీ గా సందీప్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రామ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఫొటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అంత ఒకే తాటి పై నడిపించి వారి యొక్క అభివృద్ధి కి తొర్పాటు అందిస్తామన్నారు.ఫొటో గ్రాఫర్లవీడియో గ్రాఫర్స్ జీవితాలు చాలా దుర్భర పరిస్థితులలో ఉన్నామన్నారు. మన అందరి జీవితాలపై త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఫొటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## రుషికొండ వెంకన్నకు ఉత్తరద్వార దర్శనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనవరి 1,2 మరియు 3తేదిలలో వైకుంఠ ఏకాదశి మరియు పర్వదినములలో భక్తులు అధిక సంఖ్యలో ఋషికొండ వద్ద గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే అవకాశం ఉన్నందున టి.టి.డి. వారు భక్తుల సౌకర్యార్థం ముందస్తు ఏర్పాట్లు చేయడమైనదని ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి యు.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలతో క్యూలైన్లు ఏర్పాటు, త్రాగునీరు, ప్రధమ చికిత్స వైద్య కేంద్రాలు, అగ్నిమాపక దళం, రక్షక భట వ్యవస్థ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. భక్తులందరికి ఎక్కువ సమయం దర్శనం కల్పించేందుకు ఆలయ దర్శన వేళలు పెంచుట జరిగిందన్నారు. తేది 01-01-2023 నూతన సంవత్సరం మరియు తేది 2-1-2023 వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 3-00 గంటల నుండి రాత్రి 11-00 గంటల వరకు భక్తులందరికి సర్వదర్శనం కల్పించడంతో పాటు ప్రొటోకాల్ పరిధిలోకి వచ్చే ప్రముఖులు అందరూ పై రెండు తేదీలలో ఉదయం 3-00 గంటల నుండి ఉదయం 7-00 గంటల వరకు దర్శనం కల్పించబడుతుందన్నారు. ఇందుమూలముగా భక్తులందరూ స్వామి వారిని దర్శించుకొని స్వామి కృపా కటాక్షములు పొందవలసినదిగా కోరారు. కావున భక్తులందరూ టి.టి.డి యాజమాన్యానికి, పోలీసు సిబ్బందికి, ట్రాఫిక్ సిబ్బందికి సహకరించవలసినదిగా కోరారు.

ఈ సందర్భంగా స్థలాభావము దృష్ట్యా ఎటువంటి వాహనములు కొండపైకి అనుమతించబడవని, వయోవృద్ధులు, వికలాంగులకు మాత్రము వాహన సౌకర్యం కల్పించబడునని ఆ ప్రకటనలో తెలిపారు.

## వీధి విక్రయదారుల కమిటీ మొదటి సమావేశం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని వీధి విక్రయదారుల పై నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిచే నియమించిన కార్పొరేటర్ల కమిటీ జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో మొదటి సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భీమిలి నుండి ఆర్కే బీచ్ వరకు ఎన్ని ప్రాంతాలలో వీధి విక్రయదారులకు కేటాయించవచ్చు, అలాగే పాత జైల్ రోడ్డులో ఎంత మంది అనాధికారకంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఎంతమందికి మనం అక్కడ అవకాశం కల్పించగలము పూర్తి జాబితాను అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులు ఆదేశించారు.

ఈ సమావేశంలో సభ్యులు మహమ్మద్ సాదిక్, సారిపెల్లి గోవిందరాజుల వెంకట అప్పారావు, డిప్యూటీ ఫొర్ లీడర్ అల్లు శంకర్, ఉరుకూటి నారాయణ, చెన్న జానకిరామ్, నెక్కెళ్ళ లక్ష్మి, గొలగాని వీరా రావు, గొలగాని మంగ వేణి, బీసెట్టి వసంతలక్ష్మి, ప్రధాన వైద్యాధికారి శాస్త్రి జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, చక్రవర్తి అసిస్టెంట్ సిటీ ప్లానర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఆర్టీసీ వివాదాస్పద నిర్ణయం



రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ తిరుపతి విభాగం వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. వైకుంఠ ఏకాదశికి 10 రోజుల పాటు దర్శన టికెట్లు ఉన్న ప్రయాణీకులను మాత్రమే తిరుమల కొండపైకి అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ నిర్ణయంపై శ్రీవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దర్శనానికి, బస్సులో ప్రయాణానికి సంబంధం ఏంటని, తీవ్ర వివాదానికి దారితీసేలా ఉన్న ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

దర్శనం టిక్కెట్లు ఉన్నవారే బస్సెక్కాలంటూ అధికారులు తీసుకున్న నిర్ణయం గతంలో ఎవరూ, ఎక్కడా తీసుకోలేదు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల నుంచి ఒకవేళ అలాంటి విన్నపం ఏదైనా వచ్చిందా? అంటే అదీ లేదు. ఒకవేళ వచ్చినా టీటీడీ తిరస్కరించే అవకాశం ఉంది. దర్శనానికి టికెట్లు లేనివారు ఆనంద నిలయాన్నో, వైకుంఠ ద్వారం బయటో, మహాద్వారం ముందునుంచో స్వామివారిని దర్శనం చేసుకుంటారు.

తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. నూతన సంవత్సరంతోపాటు 2న వైకుంఠ ఏకాదశి..3న వైకుంఠ ద్వాదశి కావటంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం అర్ధరాత్రి వైకుంఠ ద్వార దర్శనం తెరుచుకోనుంది. ధనుర్మాసం సందర్భంగా 2వ తేదీ వేకువజామున తిరుప్పావైతో శ్రీవారిని మేల్కొలుపుతారు.

ఏకాంతంగా ధనుర్మాస కౌంకర్యాలు నిర్వహిస్తారు. అనంతరం 1.45 గంటలకు వైకుంఠ ద్వార దర్శనాలు ప్రారంభిస్తారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు ప్రతీ రోజు దాదాపు 80 వేల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించబోతున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా క్యూ లైన్లకు బారికేడ్లు కూడా సిద్ధం చేశారు. 2వ తేదీ వైకుంఠ ఏకాదశి రోజు ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి స్వర్ణరథంపై ఆలయ మాడవీధుల్లో భక్తులను దర్శనమివ్వబోతున్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్దే ధ్యేయం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా సర్వతోముఖాభివృద్దే ధ్యేయమని, ఇందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆ మేరకు జిల్లా ఆవిర్భావ దినోత్సవం నుండి పక్క ప్రణాళికలతో అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపుగా అన్ని ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్నాయని వాటిని అభివృద్ధి పథంలో తీసుకురావడానికి అవసరమైన అన్ని ప్రణాళికలు రూపొందించామని అన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి పరిపాలనను గాడిలోకి తీసుకు రావడానికి కృషి చేస్తూ రెండు వారాల్లోనే సాధించామని ఆయన చెప్పారు. జిల్లా ప్రజలు ఎప్పటి నుండో అభివృద్ధి కోసం ఆశతో ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొంటూ జిల్లా ఆవిర్భావ అనంతరం వారి ఆశయాలు త్వరితగతిన నెరవేరాలని కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం పూర్తిస్థాయిలో పనిచేయుటకు చర్యలు చేపట్టామని, జిల్లాలో మిగిలిన అన్ని కార్యాలయాలు కూడా ఏర్పాటు చేసి పరిపాలన ప్రారంభించామని పేర్కొన్నారు. అన్ని వర్గాలు వారు ఇందుకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక రంగాలపై దృష్టి సారించామని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని కేవలం ఒక జాతీయ రహదారి జిల్లా గుండా వెళుతుందని ఆయన పేర్కొన్నారు. జాతీయ రహదారి వలన నూతన పంథా అభివృద్ధి కానవస్తుందని ఆయన చెప్పారు. ఈ జాతీయ రహదారి మార్గంలో ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తద్వారా జిల్లా అభివృద్ధికి ప్రధాన పాత్ర వహించగలదని ఆయన చెప్పారు. పాచిపెంట మండలంలో పారిశ్రామికవాడకు రెండు వేల ఎకరాలు గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జాతీయ రహదారి 130 సిడి జిల్లా గుండా 31 కిలోమీటర్ల మేర వెళ్తుందని 2023 ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి కాగలవని అన్నారు. రహదారి మొత్తం పనులు 2024 జనవరి నాటికి పూర్తి కానుందని ఆయన చెప్పారు. జిల్లా మీదుగా మూడవ రైల్వే లైన్ రావడం విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుడుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. విశాఖ - రాయపూర్ మార్గంలో పార్వతీపురం రైల్వే స్టేషన్ ఒక పెద్ద రైల్వే స్టేషన్ గా, ప్రధాన రైల్వే స్టేషన్ గా ఆవిష్కృతం కానుందని అన్నారు. గూడ్స్ రైళ్ల, పాసింజర్ రైళ్ల రాకపోకలు పెరుగుతుందని తద్వారా పర్యాటక పరంగా అభివృద్ధికి ఎక్కువ మార్గాలు చేకూరుతుందని చెప్పారు. జాతీయ రహదారి - అరకు - పాడేరు - పార్వతీపురం మన్యం జిల్లా - శ్రీకాకుళం జిల్లా గుండా వెళు న్న జాతీయ రహదారి 16 తో అనుసంధానం చేయడం వలన ఈ ప్రాంతం పర్యాటకంగా వినూత్న అవకాశాలకు, అభివృద్ధికి నిలయంగా మారుతుందని చెప్పారు. జాతీయ రహదారి, మూడవ లైన్ రైల్వే వలన ఈ ప్రాంతంలో లభించే జీడి మామిడి, అనాస, చింత పండు, బ్రౌన్ రైస్, అటవీ ఉత్పత్తులు తదితర ఉత్పత్తులకు ఇతర ప్రాంతాలతో మార్కెటింగ్ సౌకర్యం కలుగుతుందని అన్నారు. రైల్వే లైన్ కొరకు ఐదు ఎకరాలు భూమిని ఇంకా అప్పగించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.వైద్య రంగానికి జిల్లాలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొంటూ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి, వైద్య కళాశాలకు స్థలాలను గుర్తించడం జరిగిందని అన్నారు. జనవరి 26వ తేదీలోగా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు రూ.49.26 కోట్లతో ప్రారంభం అవుతాయని అన్నారు. దీంతోపాటు 18 కోట్ల రూపాయలతో మదర్ చైల్డ్ హెల్త్ కేర్ కేంద్రం ప్రత్యేకంగా రానుందని ఇందులో 100 పడకలు ఉంటాయని చెప్పారు. ఆసుపత్రిలో వివిధ పనులను చేపట్టకు రెండు కోట్ల రూపాయలను అత్యవసర నిధిగా మంజూరు చేయడం జరిగిందని త్వరలో టెండర్లు పిలవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తద్వారా వైద్య పరంగా దశ పూర్తిగా మారుతుందని ఒక మంచి మెడికల్ హబ్ గా తయారు కానుందని అన్నారు. వైద్య కళాశాల ఏర్పాటు కానుందని రానున్న ఒకటి, రెండు సంవత్సరాల్లో ఈ పనులు దాదాపుగా పూర్తి అవుతుందని చెప్పారు. జిల్లాలో సాలూరు, భద్రగిరి, కురుపాం తదితర సామాజిక ఆసుపత్రుల అప్ గ్రేడ్ జరుగుతుందని, 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నాడు నేడు క్రింద చేపట్టడం జరిగిందని, ఆరు కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలను నిర్మించడం జరుగుతుందని వివరించారు. వైద్య రంగంలో మౌలిక సదుపాయాలు కల్పినకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని కలెక్టర్ అన్నారు.ఈ ఏడాది విద్యా రంగం పట్ల ప్రత్యేక దృష్టి సాధించుటకు చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొంటూ ఇప్పటికే విద్యార్థులకు ప్రామాణికమైన విద్యా బోధన జరుగుటకు ట్యాబ్ లను పంపిణీ జరిగిందని అన్నారు. నాడు నేడు మొదటి దశలో 420 పాఠశాలలోనూ 111 కోట్ల రూపాయలతో పనులు చేపట్టగా రెండో విడతలో 545 పాఠశాలల్లో 144.82 కోట్ల రూపాయలు తో నాడు నేడు పనులను చేపట్టడం జరిగిందని, ఈ పనుల్లో రాష్ట్రంలోనే ఆరవ ర్యాంకులో నిలుచున్నామని వివరించారు. పాఠశాల రేషనలైజేషన్ చేపట్టి ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ఏర్పాటు జరిగిందని పేర్కొంటూ జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు సైతం పాఠశాలలను తనిఖీలు నిర్వహిస్తూ బోధనపరమైనటువంటి పరిణామాల పట్ల దృష్టి సాధించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో గృహ నిర్మాణం శరవేగంగా చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొంటూ పీఎంఏవై అర్బన్ క్రింద 24,176 గృహాలు మంజూరు కాగా 86 శాతం గృహాల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలవడం జరిగిందని చెప్పారు. త్వరలో వెయ్యి గృహ పట్టాలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా మరింత గృహ నిర్మాణం ప్రగతి రానుందని అన్నారు. గృహ పట్టాల కొరకు చేసిన భూ సేకరణకు పార్వతీపురంలో 5. 43 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని చెప్పారు. గత 31 వారాలుగా గృహ నిర్మాణ ప్రగతిలో జిల్లా మొదటి ఐదు స్థానాల్లో నిలిచిందని చెప్పారు. యువత పై దృష్టి సాధించడం జరుగుతుందని ఈ మేరకు జిల్లాలో మూడు జాబ్ మేళాలను నిర్వహించి దాదాపు 9 వందల మంది అభ్యర్థులకు ప్లేస్మెంట్లను ఇచ్చామని అన్నారు. పాలకొండ, కురుపాం, పార్వతీపురం కేంద్రాల్లో స్కిల్ హబ్బులను ఏర్పాటు చేసి శిక్షణ కల్పించి 600 మందికి ప్లేస్మెంట్లను ఇచ్చామని అన్నారు. రానున్న సంవత్సరంలో రెండు నుండి మూడు వేల మందికి ప్లేస్మెంట్ లు ఇవ్వాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ చెప్పారు.

**పర్యాటక రంగంపై దృష్టి**

జిల్లాలో పర్యాటక అనుకూల ప్రదేశాలు అనేకం ఉన్నాయని వాటిపై దృష్టి సాధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. గుమ్మ లక్ష్మి పురం లో ఎకో టూరిజం ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుందని, ప్రాంత ప్రకృతిని మార్పు చేయకుండా అందుకు అనుగుణంగా చక్కటి ప్రాజెక్టును నిర్మిస్తున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టు జనవరి నెలలో ప్రారంభమవుతుందని ఆరు నుంచి ఏడు కాటేజీలను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గిరిజన సంస్కృతి అనుసరించి ప్రాజెక్టులను చేపడతామని చెప్పారు. సీతంపేట మండలంలో ఆడాలి వ్యూ పాయింట్ వద్ద ఆరు నుండి ఏడు కాటేజీలు రానున్నాయని చెప్పారు. తోటపల్లి రిజర్వాయర్ వద్ద సమగ్రమైన ప్రణాళికతో దేవాదాయ, పర్యాటకశాఖల సంయుక్త ఆధ్వర్యంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రాధాన్యత భవనాలను జిల్లాలో శరవేగంగా నిర్మించుటకు అన్ని చర్యలు చేపట్టామని చెప్పారు. జిల్లా ఏర్పడినప్పుడు గ్రామ సచివాలయాల నిర్మాణాలు ప్రారంభంకానివి 70 వరకు ఉండేవని ప్రస్తుతం అన్నింటి నిర్మాణాలు ప్రారంభించామని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు 130 ప్రారంభానికి ఉండగా ఇప్పుడు ప్రస్తుతం కేవలం 22 మాత్రమే ఉన్నాయని, వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో 153 ఉండగా 24 ఉన్నాయని ఇవి కొండ శిఖరం గ్రామాలు, ప్రాంతాలు ఉండటం వలన నిర్మాణాలు జాప్యం జరుగుతుందని చెప్పారు.

**పట్టణ అభివృద్ధికి ప్రణాళిక**

పార్వతీపురం పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. బైపాస్, ఎన్.హెచ్ అనుసంధానం అవసరమని అన్నారు పార్వతిపురం పట్నానికి బైపాస్ ఏర్పాటు చేయడం, జాతీయ రహదారి తో అనుసంధానం చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని అన్నారు.పట్టణంలో పార్కులను అభివృద్ధి చేయుటకు అలాగే చెరువుగట్ల వద్ద వాకింగ్ ట్రాక్ నిర్మించుటకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో ఏనుగుల సమస్య ఉందని దీన్ని వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ చట్టం పరిధిలో చేపట్టకు చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. జిల్లాలో పౌష్టికాహార లోపం, బాల్య, తరచూ గర్భం ధరించడం వంటి కొన్ని సమస్యలను గుర్తించామని, గ్రామాల వారీగా వాటిపై చర్యలు చేపడతామని అన్నారు. వీటిని రూపుమాపాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.పట్టణంలో మురుగు కాలువల పరిస్థితి మెరుగు పరచాల్సి ఉందని, రహదారి విస్తరణ చేపట్టాల్సి ఉందని అన్నారు. వీటికి ప్రజల సహకారం అవసరమని ఆయన కోరారు. కాలువల్లో పాలిథిన్ సంచులు పడవేయడం జరుగుతుందని తద్వారా వివిధ ప్రాంతాల్లో అపారిశుద్ధ్యత, నీటిపారుదలకు ఆటంకం కలుగుతున్నాయని చెప్పారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఉదయకుమార్‌కు ఎన్టీఆర్ స్మారక పురస్కారం!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వడ్లాది ఉదయ్ కుమార్ కు, శ్రీ దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖ రత్న కళాపరిషత్ డా.నందమూరి తారక రామారావు స్మారక పురస్కారాన్ని శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ప్రధానం చేసింది. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు విశాఖ రత్న కళా పరిషత్,డా.నందమూరి తారక రామారావు నాటకోత్సవాల కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ నగరంలో సంవత్సరం పాటు ప్రతి నెల కళాకారులు వివిధ సంస్కృత కార్యక్రమాలు ప్రదర్శనతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభావంతులు గుర్తించి ఎన్టీఆర్ స్మారక పురస్కారం ప్రదానం చేస్తున్నారు. అందులో భాగంగా ఎనిమిదో నెల కార్యక్రమాన్ని ఉపకార గ్రూప్ అధినేత కంచర్ల అచ్యుతరావు సహకారంతో ద్వారకానగర్ పౌర గ్రంథాలయం ఏసీ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఉదయకుమార్ తో పాటు పలువురు పాత్రికేయులు, సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులుకళా రంగప్రముఖులను అతిధులచే ఎన్టీఆర్ స్మారక పురస్కారాలతో కిరీటం, దుస్సాలువా జ్ఞాపక అందించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కళాప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కళాభూషణ్, పీఏభాస్కరరావు, అతిధులు గోడి నరసింహాచారి విజయలక్ష్మి దంపతులు, సినీదర్శకులు దుగ్గివలస దివాకర్, కుమార్, నాయక్, తిలక్, పట్నాయక్, సన్‌మూర్తి, మల్లిక ఇతర ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలను అభినందించారు.

# భక్తులకు మాస్క్ తప్పనిసరి



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** కొవిడ్ మళ్లీ వ్యాపిస్తున్నందున సింహాచలం లకు వచ్చే భక్తులందరూ మాస్క్ తప్పనిసరిగా ధరించి రావాలని ఆలయ ఈవో త్రినాధ రావు విజ్ఞప్తి చేశారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబు ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణ మూర్తి వై శ్రీనివాసరావు నరసింహారాజు జంగం శ్రీనివాసరావు ఆనంద్ కుమార్ ధర్మకర్తలు భక్తులు వేళ్ళు మార్గాలను పలు విషయాలపై వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై మాట్లాడుతూ... కార్లు బైక్ లపై వచ్చే భక్తులు కొండ దిగువన గల శ్రీదేవి కాంప్లెక్స్ ఎదురుగా గల పార్కింగ్ ప్లేస్ లో పార్కింగ్ చేసుకొని కొండపైకి ఆర్టీసీ దేవస్థానం బస్సుల్లో రావాలని తెలిపారు సామాన్య భక్తులకు ఎక్కువ సంఖ్యలో వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలనే ఉద్దేశంతో జనవరి 2 ఉత్తర ద్వార దర్శనం ఉదయము 5: 30 నిమిషాల నుండి10: 30 నిమిషాల వరకు వైకుంఠద్వార దర్శనం కల్పిస్తున్నట్టు తెలిపారు.

# సీఎంను కలిసిన పీలా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైద్య కళాశాల శంకుస్థాపన కార్యక్రమానికి నర్సీపట్నం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంట్ మహిళాధ్యక్షురాలు, 26వ వార్డు ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఆయనకు వారు స్వాగతం పలికి కాసేపు మాట్లాడారు.

# పార్వతీపురంలో విజయవంతంగా కన్వీనర్లు, వాలంటీర్ల ఆత్మీయ కలయిక



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు కు ఆత్మీయ కలయిక సమావేశం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కన్వీనర్లుకు, వాలంటీర్లకు ప్రభుత్వం, పార్టీ ఆదేశాలను సిరశా వహించాలి అని దిశానిర్దేశంచేసారు. నాయకులునియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పరిశీలకులు శోభా హైమావతి, పులి రాజు, రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, జెమ్మాన ప్రసన్న కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశానుసారం నియోజకర్గ స్థాయిలో గల వార్డు మరియు గ్రామ సచివాలయంల కన్వీనర్లు మరియు వాలంటీర్లు తో కలిసి ఈరోజు మన ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య నాయకులు జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారి సమక్షంలో ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమం ద్వారా మీ అందరికీ చిన్న శ్రీను దిశానిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పైన తెలిపిన ముఖ్యులు అంతా మాట్లాడిన అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లుకు, కన్వీనర్లకు అప్పగించిన బాధ్యతలను మరింత మనసమర్ధ వంతంగా నిర్వహించాలి అని అందుకు అందరూ కూడా కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపు ఇచ్చారు. వచ్చే జనవరి 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పెంచిన వైయస్ ఆర్ పింఛన్లను వాలంటీర్లుతో కలిసి కన్వీనర్లు ప్రతీ ఒక్క లబ్ధిదారులు ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఇచ్చే లెటర్ ను అందచేసి ప్రభుత్వం చేసిన సహాయాన్ని వారికి వివరించాలి అని తెలిపారు.అలానే వచ్చే జనవరి 8వ తేదీ నుంచి 29వ తేదీ లోపు వాలంటీరుకు ఇద్దరు చెప్పిన ఒక మహిళ మరియు ఒక మగ గృహ సారథులను నియమించి వారూ అంతా కూడా 29న బాధ్యతలు చేపట్టి కన్వీనర్లు, వాలంటీర్లుతో కలిసి ప్రభుత్వ కార్యక్రమాలులో పాల్గొనీ వారి గృహాల పరిధిలో ప్రభుత్వ పథకాల్లో విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని వ్యవస్థను మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్నాము అని ప్రజలకు అత్యంత సౌలభ్యమైన పరిపాలన అందించేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారు అని తెలిపారు.గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామ వార్డులలో గడపకు వెళ్లిన వెంటనే స్థానికంగ ఉన్న అనేక సమస్యలను గుర్తించి అక్కడికి అక్కడే త్వరితగతిన పరిష్కరిస్తున్నాము అన్నారు

శాసనసభ్యులు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి వెళ్ళతు దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపించడం జరుగుతుంది అని ఒకవేళ ఏదైనా సమస్య వారి దృష్టికి రాకపోతే ఆయా గ్రామాల వాలంటీర్లు, కన్వీనర్లు సహకారంతో వాటిని తప్పక పరిష్కారం చేయడం జరుగుతుంది అన్నారు.వాలంటీర్లు, కన్వీనర్ లు వార్డులకు, గ్రామాలకు చెందిన వారు కాబట్టి మీ చుట్టూవున్న వారు కూడా మీవారు కాబట్టి నిష్పక్షపాతంగా వారికి సేవలు అందించి మన ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి.గతలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో రోడ్లు నిర్మాణాలు, త్రాగు నీటి కుళాయిలు, డ్రైనేజ్, సిసి రోడ్డు నిర్మాణాలు, విద్యుత్ సమస్యలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అనేక సమస్యలు పరిష్కరించడం జరిగింది.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మన ప్రాంతానికి సీఎం ఇచ్చిన హామీ మేరకు కొత్త జిల్లాను ఏర్పాటు చేయడమే కాకుండా మన ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన ప్రభుత్వ వైద్యశాలను మంజూరు చేయడం జరిగినది అని అలానే మన ప్రాంత ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగింది అని తెలిపారు.మనమంతా కలిసి ప్రభుత్వ మరియు పార్టీ కార్యక్రమాలలో పాల్గొని వాటిని సక్రమంగా నిర్వర్తించి వచ్చే ఎన్నికలలో మన నియోజకవర్గం శాసనసభ్యుల ను అత్యంత భారీ మెజారిటతో గెలిపించుకునీ అక్కడ మన రాష్ట్ర సీఎం వైయస్ జగన్ ని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని జెడ్పీ చైర్మన్ పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, ఏఎంసి చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మండలాలు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు, నాయకులు, సచివాలయంల కన్వీనర్లు, వాలంటీర్లు, ఉన్నారు.

# ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన శ్రీకాకుళం డీఈవో



**శ్రీకాకుళం :** 2023 సంవత్సరపు ఏపీటీఎఫ్ డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, జీవోల పుస్తకం లను శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి, జిల్లాశాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, జిల్లా కార్యదర్శులు చావలి శ్రీనివాస్, దాసరి రామ్మోహన్ రావు , రాష్ట్ర కౌన్సిలర్ సదాశివుని శంకరరావు, సీనియర్ నాయకులు శ్రీకాకుళం జిల్లా శాఖ పూర్వ అధ్యక్షులు రౌతు గణపతి రావు నాయుడు మొదలగువారు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు కలుగజేయాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, విద్యాపారంగా అభివృద్ధి సాధించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ద్వారా సహాయం పొందుతున్న వర్గాలు వాటిని వినియోగించుకుని ఆర్థిక అభ్యున్నతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నూతన సంవత్సరం మరో మైలురాయి కావాలని ఆయన అన్నారు.



# ఈ వాటర్ తాగితే.. శరీరంలోని చెత్త అంతా క్లీన్ అవుతుంది..!



మనం ఆరోగ్యంగా ఉండటానికి.. సరైన మొత్తంలో పోషకాలు అవసరం. మనం తీసుకునే ఆహారం, పానీయాల నుంచి శరీరం పోషకాలను గ్రహిస్తుంది. కానీ పేలవమైన జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, అనారోగ్యాలు.. ఈ సామర్థ్యాన్ని తగ్గించవచ్చు. మన శరీరాన్ని రీసెట్ చేయడానికి డీటాక్సిఫికేషన్ అవసరం అని నిపుణుల చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఆకలి, నొప్పిని తగ్గిస్తుంది. ఇది కాకుండా, హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, నిద్రను మెరుగుపరుస్తుంది, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. డీటాక్సిఫికేషన్ మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, లివర్ వంటి ముఖ్యమైన అవయవాల్లో పేరుకున్న శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ప్రముఖ పోషకాహార నిపుణురాలు.. లవ్‌నీత్ బాత్రా.. న్యాచురల్ డిటాక్స్ డ్రింక్స్ గురించి మనకు వివరించారు. డిటాక్స్ డ్రింక్స్.. శరీరంలోని మురికిని తొలగించడంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తాయని అన్నారు.

**ధనియాల నీళ్లు..** ధనియాలు.. సహజంగా మూత్రవిసర్జనకు సహాయపడతాయి. ఇవి శరీరంలో పేరుకున్న వ్యర్థ పదార్థాలను.. మూత్రం ద్వారా తొలగిస్తాయి. ధనియాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. ధనియాలు.. జీవక్రియను నియంత్రించడంలో సహాయపడతాయి.

**ఎలా తయారు చేసుకోవాలి..** ఒక టీస్పూన్ ధనియాలను.. 1 గ్లాస్ నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఇవి ఉదయం ఫిల్టర్ చేసి.. ఖాళీ కడుపుతో తాగండి. లేకపోతే.. ఉదయం ధనియాలను నీటిలో 10 నిమిషాలు మరిగించి, చల్లారిన తర్వాత తాగినా మంచిదే.

**యాపిల్, దాల్చిన చెక్క నీరు..** యాపిల్, దాల్చిన చెక్క నీరు జీవక్రియకు బూస్టర్‌గా పనిచేస్తుంది. యాపిల్-దాల్చినచెక్క వాటర్‌లో యాంటీఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి, గుండె జబ్బులను నివారిస్తాయి. అంతే కాకుండా ఇందులో ఉండే పోషకాలు శరీరాన్ని డిటాక్స్ చేయడానికి కూడా పని చేస్తాయి.

**ఎలా తయారు చేసుకోవాలి..?** ఒక గ్లాసు నీటిలో యాపిల్ ముక్కలు, 1 దాల్చిన చెక్క ముక్క వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగండి.

**కీరా ం పుదీనా ం అల్లం ం నిమ్మకాయ..** ఇది అత్యంత శక్తివంతమైన డిటాక్స్ డ్రింక్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. నిమ్మకాయ నిమ్మకాయ సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడంతో పాటు.. రోగనిరోధనక శక్తిని పెంచుతుంది. పుదీనా జీర్ణక్రియకు మేలు చేస్తుంది. దోసకాయలో 96% నీరు ఉంటుంది, ఇది శరీరానికి అదనపు తేమను అందిస్తుంది. అల్లం ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది, జీర్ణక్రియలో సహాయపడుతుంది, పొట్టను శుభ్రం చేస్తుంది.

**ఎలా తయారు చేసుకోవాలి..?** కొన్ని దోసకాయ ముక్కలు, పుదీనా, అల్లం, నిమ్మకాయలను నీటిలో వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రిపూట/కనీసం 4 గంటలు అలా వదిలేయండి. ఇప్పుడు దానిని ఫిల్టర్ చేసి వాటర్ తాగండి.

**స్ట్రాబెర్రీ, నిమ్మరసం..** స్ట్రాబెర్రీ, నిమ్మరసం కలిపిన నీటిని తాగడం వల్ల శరీరం డిటాక్స్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. స్ట్రాబెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది కాకుండా, ఇది ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించడంలో, ఇన్సులిన్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. నిమ్మరసం పాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరం pH స్థాయిని సమతుల్యం చేస్తుంది.

**ఎలా తాయారు చేసుకోవాలి..?** స్ట్రాబెర్రీలు, కొన్ని నిమ్మకాయ ముక్కలను ఒక గ్లాసు నీటిలో 3-4 గంటలు నానబెట్టండి. ఈ నీళ్లు రోజంతా కొద్దికొద్దిగా తాగండి.

**జీలకర్ర వాటర్..** జీలకర్ర నీటిలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ మైక్రోబియల్ ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో సహాయపడుతుంది. జీలకర్ర వాటర్ తాగితే.. జీవక్రయ మెరుగుపడుతుంది, ఆకలి కలిగించే హార్మోన్లను నియంత్రిస్తుంది. ఈ వాటర్ తాగితే.. బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుంది.

**ఎలా తయారు చేసుకోవాలి..?** రాత్రి పడుకునే ముందు 1 టీస్పూన్ జీలకర్రను 1 గ్లాసు నీటిలో నానబెట్టండి. ఈ నీటిని ఉదయాన్నే వడపోసి ఖాళీ కడుపుతో తీసుకోండి.

# నీరుని ఈ సమయంలో అస్సలు తాగకూడదు.. తాగారో జీర్ణ సమస్య, ఊబకాయం వస్తుంది!



ఈ భూ ప్రపంచంలోని ప్రతి జీవికి అత్యంత అవసరమైన పదార్థం 'నీరు'. ముఖ్యంగా మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు నీరు ఎంతగానో ఉపయోగపడుతుంది. రోజూ 4-5 లీటర్ల నీరు త్రాగడం మంచిదని నిపుణులు చెబుతుంటారు. అయితే ఇదే నీరు మన ఆరోగ్యాన్ని కూడా పాడు చేసి.. వ్యాధుల బారిన పడే అవకాశం కూడా ఉంది. నిజానికి నీటిని సరైన పద్దతిలో తాగడం వల్ల ఎటువంటి హాని ఉండదు. సక్రమంగా తాగక పోవడం వల్లనే మనం అనారోగ్యానికి గురవుతాం. త్రాగే నీటికి సంబంధించిన విషయాల గురించి ఇప్పుడు ఓసారి తెలుకుందాం.

**సరిగా జీర్ణం కాదు:** చాలా మంది ఆహారం తీసుకునేటప్పుడు.. నీరు తాగుతూనే ఉంటారు. ఇలా చేయడం ఆరోగ్యానికి హానికరం. మనం తింటున్నప్పుడు మన జీర్ణవ్యవస్థ చురుకుగా ఉంటుంది. దాంతో తీసుకున్న ఆహారాన్ని ఏకకాలంలో జీర్ణం చేస్తుంది. ఆహారంతో పాటు నీరు తీసుకుంటే.. అప్పుడు జీర్ణవ్యవస్థలో ఆటంకం ఏర్పడుతుంది. పొట్టలోని ఆహారం సరిగా జీర్ణం కాదు.

**గుండెల్లో మంట:** ఆహారంతో పాటు నీటి ఎక్కువగా తీసుకుంటే.. గ్యాస్-ఎసిడిటీ, పుల్లని బెవులు వస్తాయి. అంతేకాదు యాసిడ్ రిలాక్సేషన్‌కు దారితీస్తుంది. దీని కారణంగా గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు మొదలవుతాయి. ఆహారం పూర్తిగా జీర్ణం కాకపోవడం వల్ల పొట్టలో కొవ్వు క్రమక్రమంగా పెరుగుతుంది.

**15-30 నిమిషాల తర్వాత:** జీర్ణవ్యవస్థ సరిగా పనిచేయాలంటే.. ఏదైనా తిన్న 15-30 నిమిషాల తర్వాత నీటిని తాగాలని వైద్యులు చెబుతున్నారు. అప్పటిలోగా ఆహారం చాలా వరకు జీర్ణమవుతుంది. 15-30 నిమిషాల తర్వాత కూడా చల్లటి నీటికి బదులుగా గోరు వెచ్చని నీటిని తీసుకోవడం మంచిది. ఇలా చేయడం ద్వారా జీర్ణ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం ఉండదు.

**గోరు వెచ్చని నీరు:** ఆహారం గొంతులో చిక్కుకుపోతుందనే భయం లేదా కారం అవుతదని నీటిని పక్కనే ఉంచుకుంటాం. అయితే చల్లని నీరు కాకుండా గోరు వెచ్చని నీళ్లను పెట్టుకోవడం మంచిది. అత్యవసర సమయంలో ఆ నీటిని ఉపయోగించవచ్చు. అలా చేస్తే జీర్ణక్రియ ప్రక్రియకు ఎలాంటి హాని ఉండదు.

# రోజూ సొరకాయ జ్యూస్ తాగితే.. హైపర్‌టెన్షన్ దూరం అవుతుంది..!



సొరకాయ పేరు చెబితేనే కొంతమంది ముఖం చిట్లించుకుంటారు. సొరకాయ కూర తినడానికి అంతగా ఇష్టపడరు. కానీ, సొరకాయలోని పోషక విలువలు గురించి తెలిస్తే మాత్రం దానిని వదిలిపెట్టరు. సొరకాయలో విటమిన్ సి, బి, రైబోఫ్లేవిన్, జింక్, థయమిన్, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి హాని చేసే కొవ్వు ఇందులో ఉండదు. బరువు తగ్గాలనుకునే వారికి సొరకాయ బెస్ట్ ఆప్షన్. దీనిలో ఉండే అధికంగా ఉండే పీచు జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. సొరకాయను కూరగా తీసుకోవడం కంటే.. జ్యూస్‌గా తీసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా సొరకాయ జ్యూస్ తీసుకుంటే.. అరోగ్య సమస్యలు దూరం అవుతాయని అన్నారు.

**హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది..**

సొరకాయ జ్యూస్ క్రమం తప్పకుండా తాగితే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుందని ఆయుర్వేద వైద్యురాలు దీక్షా భావ్‌సర్ అన్నారు. సొరకాయలో ఉండే.. పొటాషియం రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారు.. పరగడుపున సొరకాయ జ్యూస్ తాగితే బీపీ కంట్రోల్‌లో ఉంటుంది. దీనిలో కొద్ది మొత్తంలో లభించే సూక్ష్మ పోషక ఖనిజాలు గుండె జబ్బులు రాకుండా చూస్తాయి.

శరీరం నుంచి వ్యర్థాలను తొలగిస్తుంది..

సొరకాయ జ్యూస్ న్యాచురల్ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇది తాగితే.. శరీరం నుంచి విష పదార్థాలు తొలగుతాయి. ఈ జ్యూస్‌తో అవయవాల పనితీరు మెరుగుపడుతుంది.

శ్వాసకోశ సమస్యలు దూరం అవుతాయి..

సొరకాయ వాత, పిత్త దోషాలను సమతుల్యం చేస్తుంది. దీనిని అల్సర్, జ్వరం, నొప్పులను, శ్వాసకోసం సమస్య చికిత్సలో ఉపయోగిస్తారు. యూరినరీ ఇన్ఫెక్షన్స్‌కి చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. యూరిన్‌లో ఉండే యాసిడ్ కంటెంట్‌ని బాలెన్స్ చేయడం ద్వారా ఇన్ఫెక్షన్ తగ్గుతుంది.

బరువు తగ్గుతారు..

ఈ జ్యూస్ ఆకలిని తగ్గిస్తుంది. మెటబాలిజంను మెరుగుపరుస్తుంది. దీంతో.. బరువు తగ్గడం తేలికవుతుంది. శరీరంలోని క్యాలరీలను అతి సులభంగా తగ్గిస్తుంది.

అందానికీ మేలు చేస్తుంది..

సొరకాయ జ్యూస్ ఆరోగ్యానికే కాదు.. అందానికీ మేలు చేస్తుంది. సొరకాయ జ్యూస్ తరచూ తీసుకుటే.. తెల జుట్టు, ముడతల సమస్య దూరం అవుతాయి. ఈ రసాన్ని తలకు అప్లై చేస్తే.. జుట్టు రాలడం, నెరవడం సమస్యలు పరిష్కారం అవుతాయి.

**ఎలా తయారు చేసుకోవాలి..** ఇవి తీసుకోండి.. సొరకాయ-మీడియం సైజ్, పుదీనా ఆకులు-పది, అల్లం-అరంగుళం ముక్క, నిమ్మకాయ-ఒకటి, బ్లాక్ సాల్ట్-రుచికి సరిపడా.

సొరకాయ తొక్కతీసి శుభ్రంగా కడిగి ముక్కలుగా తరిగి బ్లెండర్‌లో వేయాలి. దీనిలోనే తొక్కతీసిన అల్లం, పుదీనా, రుచికి సరిపడా బ్లాక్‌సాల్ట్ వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. గ్రైండ్ అయిన మిశ్రమాన్ని పలుచని వస్త్రంలో వడగట్టి జ్యూస్‌ను తీసుకోవాలి. ఈ జ్యూస్‌లో నిమ్మరసం పిండి తాగండి.

**వీళ్లు తాగకూడదు..** మీరు కడుపు, పేగులకు సంబంధించిన సమస్యతో బాధపడుతుంటే.. పచ్చి సొరకాయ జ్యూస్ తాగకూడదు. మీరు ముందుగా సొరకాయను ఉడకబెట్టి జ్యూస్ చేసుకోవడం మంచిది. కొంతమందికి పచ్చి సొరకాయ జీర్ణకావడం కష్టం అవుతుంది. దీని దృష్టిలో ఉంచుకుని సొరకాయ ఉడకబెట్టడం మంచిది.

# మీ ఇంట్లో ఫ్రిడ్జ్ ఉందా.? ఈ పొరపాట్లు చేస్తున్నారేమో చూసుకోండి



ప్రస్తుతం ఫ్రిడ్జ్ లేని ఇల్లు లేదని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రతి ఒక్కరి ఇంట్లో ఫ్రిడ్జ్ తప్పనిసరి వస్తువుగా మారిపోయింది. ఆహార పదార్థాలు పాడవకుండా ఉండడానికి ఫ్రిడ్జ్‌ను ఉపయోగిస్తుంటారు. ఫ్రిడ్జ్‌లో ఉండే చల్లటి వాతావరణం పదార్థాలు ఎక్కువ కాలం పాడవకుండా ఉండే చూసుకుటుంది. ముఖ్యంగా వేసవిలో ఆహారం బయట ఉంటే త్వరగా పాడవుతుంది. ఇలాంటి సమయాల్లో ఫ్రిడ్జ్‌ను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే ఫ్రిడ్జ్ ఉపయోగించే విధానంలో మనం తెలిసి, తెలియక చేసే కొన్ని తప్పులు అనర్థాలకు దారి తీస్తుందని మీకు తెలుసా.? ఫ్రిడ్జ్‌లో ఎలాంటి ఆహార పదార్థాలను స్టోర్ చేసుకోవాలి.? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

వండిన వస్తువులను, పచ్చి కూరగాయలను ఒకే రాక్‌లో స్టోర్ చేయకూడదు. దీనివల్ల అవిచెడిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి వేరు వేరు రాక్స్‌లో అది కూడా గాలి చొరబడని మూతను ఉంచాలి.

ఇక కాల్చిన ఆహార పదార్థాలను ఫ్రిడ్జ్‌లో ఉంచితే ఎట్టి పరిస్థితుల్లో స్టీల్ బాక్సలలోనే స్టోర్ చేయాలి. ప్లాస్టిక్ వాటిలో పెడితే ఆరోగ్యానికి హానికరం.

ఫ్రిడ్జ్‌లో ఉండే డీప్ కింద ఎలాంటి ఆహార పదార్థాలు ఉంచకూడదు. ఫ్రీజర్ కింద అత్యంత తక్కువ ఉష్ణోగ్రత ఉంటుంది. కాబట్టి ఆహారం పడయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి ఫ్రీజర్‌కు ఒక ర్యాక్‌ను వదిలి ఫుడ్‌ను స్టోర్ చేసుకోవాలి.

కొందరు చపాతీల కోసం తయారు చేసిన పిండిని కూడా ఫ్రిడ్జ్‌లో పెడతారు. అయితే దీనివల్ల జీర్ణ వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఫ్రిడ్జ్‌లో ఉంచిన పిండితో చేసే రోటీలు అంత త్వరగా జీర్ణం కావు.

పాలను కూడా ఎక్కువ సేపు ఫ్రిడ్జ్‌లో ఉంచకూడదు. పాలలో బ్యాక్టీరియా ఫామ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ స్టోర్ చేయాల్సిన వస్తే గాలి వెళ్లకుండా మూత బిగించాలి.

వెన్నను ఫ్రిడ్జ్‌లో 15 రోజులకు మించి ఉంచకూడదు. ఇలా చేయడం వల్ల వెన్న క్వాలిటీతో పాటు రుచి కూడా తగ్గుతుంది. అందులోనూ వెన్నను ఫ్రిడ్జ్‌లో పెట్టే ముందు బాగా ప్యాక్ చేయాలి.

పొరపాటున కూడా బ్రెడ్‌ను ఫ్రిడ్జ్‌లో స్టోర్ చేయకూడదు. ఇలా చేయడం వల్ల బ్రెడ్‌పై ఫంగస్ ఫామ్ అయ్యే అవకాశాలు ఉంటాయి.

బంగాళాదుంపలను ఫ్రిడ్జ్‌లో ఎట్టిపరిస్థితుల్లో స్టోర్ చేయకూడదు. ఇలా చేస్తే దానిలోని పిండి పదార్థం విచ్ఛిన్నమై, తియ్యగా మారే అవకాశాలు ఉంటాయి.

వండి అన్నాన్ని రెండు రోజులకు మంచి ఫ్రిడ్జ్‌లో ఉంచకూడదు. ఫ్రిడ్జ్ నుంచి తీసిన తర్వాత, సాధారణ ఉష్ణోగ్రతలో కొద్దిసేపు ఉంచి, ఆ తర్వాతే ఆహారాన్ని తీసుకోవాలి.

కట్ చేసిన పండ్లను ఫ్రిడ్జ్‌లో ఎట్టి పరిస్థితుల్లో ఉంచకూడదు. దీనివల్ల ఆరోగ్యానికి హని చేస్తుంది.

# కొత్తిమీర టీని ఎప్పుడైనా తాగారా..?



చలికాలంలో వేడివేడి టీ తాగుతుంటే ఎంత హాయిగా ఉంటుందో మాటల్లో వివరించలేము. ఉదయం నిద్రలేవగానే టీ తాగితే చలి సగం వదిలిపోయిన్లే అనిపిస్తుంది. ఆ కారణంతో టీ, కాఫీ, లెమన్ టీ, బాదం టీ వంటివాటిని మీరు ఇప్పటికే తాగి ఉంటారు. మరీ కొత్తిమీర(పార్స్లీ) టీ ఎప్పుడైనా తాగారా..? కొత్తిమీరను కూరల్లో కదా ఉపయోగించేది.. దానితో టీ కూడా చేస్తారా అని ఆశ్చర్యపోతున్నారా..? అయితే మీకు కేవలం కొత్తిమీర టీ గురించి మాత్రమే కాదు.. దాని ప్రయోజనాలు కూడా తెలియనట్లే. కొత్తిమీర టీలో అనేక పోషకాలతో పాటు యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. అయితే కొత్తిమీర టీని ఎలా చేయాలి.

**కొత్తిమీర టీ తయారీ విధానం:**

కొత్తిమీర టీని తయారు చేసేందుకు 1 టీస్పూన్ ఎండిన కొత్తిమీర ఆకులు, 1 టేబుల్ స్పూన్ తాజా ఆకులను సమాన నిష్పత్తిలో తీసుకోండి. తర్వాత టీపాయ్‌లో ఒక కప్పు నీటిని మరిగించాలి. తరిగిన పొడి పార్స్లీ ఆకులను వేడినీటిలో కలపండి. తర్వాత రుచి కోసం ఒక చెంచా తేనె, కొన్ని చుక్కల నిమ్మరసం జోడించండి. ఒక రెండు నిమిషాల తర్వాత మీ కొత్తిమీర టీని మీరు ఆస్వాదిస్తూ తాగవచ్చు.

**కొత్తిమీర టీ ఆరోగ్య ప్రయోజనాలు..**

రక్త ప్రసరణలో మెరుగుదల: కొత్తిమీర టీలో ఐరన్ పుష్కలంగా ఉన్నందున ఇది రక్త ప్రసరణను మెరుగుపరిచి, రక్తహీనత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కొత్తిమీరలోని ఫోలిక్ యాసిడ్.. హెూమోసిస్టీన్ ప్రభావాలను నివారించడం ద్వారా రక్త నాళాల నిర్వహణకు సహాయపడుతుంది. హెూమోసిస్టీన్ రక్త నాళాలను దెబ్బతీసి, గుండె ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది.

రోగనిరోధక శక్తి: శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో కొత్తిమీర టీ సహాయపడుతుంది. విటమిన్ సీ, ఏ లను కలిగి ఉన్న కొత్తిమీర టీ.. రక్తంలో ల్యూకోసైట్లు ఏర్పడటానికి కూడా సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతాయి.

ఎముకల దృఢత్వం: కొత్తిమీరలో ఉన్న విటమిన్ కె శరీరంలో ఆస్టియోబ్లాస్ట్ చర్యను పెంచి ఎముకల నిర్మాణంలో సహాయపడుతుంది. ఎముకల సాంద్రతను పెంచే అనేక ప్రొటీన్‌లను యాక్టివేట్ చేసేందుకు కూడా కొత్తిమీర పనిచేస్తుంది.

క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నివారణ: శరీరంలోని కణాలను రక్షించే యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు , కెరోటినాయిడ్లు కొత్తిమీరలో పుష్కలంగా కనిపిస్తాయి. ఊబకాయం, పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి కొత్తిమీరలోని ఫ్లేవనాయిడ్లు ఉపకరిస్తాయి. రొమ్ము క్యాన్సర్‌లో క్యాన్సర్ కణాల విస్తరణను తగ్గుముఖం పట్టించేందుకు ఉపకరించే కెరోటినాయిడ్లలో లుటిన్ ఒకటి.

# హెయిర్ బొటాక్స్ చేయించుకుంటే జుట్టు స్ట్రెయిట్ అవుతుందా..

ఇది స్పెషల్ ట్రీట్‌మెంట్ అని తెలుసుకోవడానికి ఓ ట్రెండింగ్ ట్రీట్‌మెంట్ గురించి తెలుసుకుందాం. హెయిర్ బొటాక్స్ అనేది ఓ డీప్ కండీషనింగ్ ట్రీట్‌మెంట్. ఇది హెయిర్ ఫైబర్స్‌ని ఫిల్లర్‌తో పూస్తుంది. అంటే కెరాటిన్. ఈ ట్రీట్‌మెంట్ జుట్టు మందంగా, మెరిసేలా చేయడానికి ప్రతి వెంట్రుకపై సమర్థవంతంగా పని చేస్తుంది. హెయిర్ బొటాక్స్ అనేది కొత్త, ట్రెండింగ్ ట్రీట్‌మెంట్. ఇది ఇప్పటికే ప్రపంచంలో సెలూన్‌లోకి ప్రవేశించి, మంచి రివ్యూలను సంపాదించుకుంది.

ట్రీట్‌మెంట్ లేని క్యూటికల్ లేయర్స్‌ని బాగు చేయడం, పోయిన క్యూటికల్స్‌ని తాత్కాలికంగా పెట్టడం, జుట్టును హైడ్రేషన్ జరుగుతుంది ఈ బొటాక్స్ ట్రీట్‌మెంట్‌లో దీంతో పాటు డీప్ కండిషనింగ్, జుట్టుని అందంగా మారుస్తుంది. అదే విధంగా, హెయిర్ బొటాక్స్ అనేది యాంటీ ఏజింగ్ ట్రీట్‌మెంట్. ఇది దెబ్బ తిన్న జుట్టుని మార్చుతుంది.



**హెయిర్ బొటాక్స్ కావాల్సినవి..**

సాధారణంగా, మీ జుట్టు మందాన్ని తిరిగి తీసుకోవడానికి కొన్ని పదార్థాలను వాడతారు. అవి కింది వాటిలో ఏవైనా కావొచ్చు.

కెరాటిన్, కొల్లాజెన్, విటమిన్స్ బి5, విటమిన్ ఈ స్ట్రెయిట్ అవుతుందా..

హెయిర్ బొటాక్స్ ట్రీట్‌మెంట్ మీ జుట్టుని అందంగా సున్నితంగా చేస్తుంది. ఇది మీ జుట్టు ఆకృతిని పూర్తిగా మార్చొదు. మృదువుగా చేస్తుంది. కానీ, వేరే స్ట్రెయిటనింగ్‌లా స్ట్రెయిట్ జుట్టు ఉంటుందన్న గ్యారెంటీ లేదు. నిజానికి, మీ జుట్టు ఉంగరాలది అయితే, స్ట్రెయిట్‌గా అవుతుందని అస్సలు ఊహించొద్దు. కాబట్టి మీ మెయిన్ గోల్ కండిషనింగ్, హైడ్రేటెడ్ హెయిర్ అయితే దీనిని మీరు ట్రై చేయొచ్చు.

ఎలాంటి జుట్టుకి ఇది వాడొచ్చు అంటే.. స్ప్లిట్ ఎండ్స్, బ్రేకేజ్, జుట్టు దెబ్బతినడం, ఫ్రిజీ హెయిర్, షైన్ లేకపోవడం.

ఇలాంటి ఏ సమస్యలు ఉన్నా మీరు ఈ ట్రీట్‌మెంట్‌ని తీసుకోవచ్చు. అదే విధంగా ఏదైనా స్పెషల్ అకేషన్ ఉన్నప్పుడు జుట్టు అందంగా, నిగనిగలాడేందుకు ఈ ట్రీట్‌మెంట్ చాలా హెల్ప్ చేస్తుంది.

# సీఐటీయూ రాష్ట్ర సభలకు ఆహ్వానం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో శనివారం సిఐటియు నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు కష్టజీవులు పడుతున్న సమస్యలపై జనవరి 2,3,4 తేదీల్లో సిఐటియు రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభల్లో రాష్ట్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పులు చేయడం యజమానులకు కార్మికులను బానిసలుగా అప్పగించే చట్టాలకు వ్యతిరేకంగా ఈ మహాసభ ద్వారా సమరాన్ని పూరించబోతున్నామని తెలిపారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై అలాగే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఈ మహాసభ చర్చించబోతుందని గని శెట్టి తెలిపారు రాష్ట్రంలో పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు ప్రమాదాల అరికట్టడం కోసం చర్యలు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణ నిలుపుదల చేయాలని తీర్మానాలు జరుగుతాయన్నారు ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి వ్యతిరేకంగా పోరాడుతామని ఆయన తెలిపారు స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని అలాగే భవన నిర్మాణం ముఠా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిఐటియు నాయకులు గేదల అప్పారావు పి . పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలు పంపిణీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 11వ వార్డ్ కనకదుర్గ నగర్ సెక్టర్ 3 ఆరిలోవ విశాఖ ముస్లిం మదర్స లో ముస్తఫా ముస్లిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై వారి చేతుల మీదుగా వృద్దులకు చీరలు అందజేశారు. చీరలకు ఆర్థిక సాయం చేసిన హాజీ అబ్బాస్ హుస్సేన్ కు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు ఎస్కే కాలేషా, కార్యదర్శి అక్బర్ అలీ, కోశాధికారి జానీ టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, మగడ రాజారావు, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అనకాపల్లి పై లఘు చిత్రాల పోటీ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా సాంస్కృతిక, సామాజిక మరియు పర్యాటక సంపద అనే అంశంపై లఘు చిత్రం (షార్ట్ ఫిలిం/ వీడియో) నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల వీడియోల నిడివి 5 నుండి 10 నిమిషాలు ఉండవచ్చున్నారు. అనకాపల్లి జిల్లా సహజ సౌందర్యం, ఆధ్యాత్మిక ప్రదేశాలు, సంస్కృతి, చరిత్ర మరియు %ఖూా% చిత్రీకరించాలన్నారు. ఎంపిక చేసిన వాటిలో ముగ్గురు విజేతలకు మంచి నగదు బహుమతి తో పాటు సత్కారం కూడా ఉంటుందని చెప్పారు. జనవరి 20 తేదీ లోగా ఈ లఘు చిత్రాలు అందజేయాలన్నారు. ఈ పోటీలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు గరిష్ట సంఖ్యలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి ఆదేశాలతో అనారోగ్య బాధితులకు 1 లక్ష అందజేసిన జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి నర్సీపట్నం పర్యటనలో 12 మంది అనారోగ్య బాధితులు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి తమ బాధను వ్యక్తపరిచి తమకు సహాయం చేయవలసిందిగా కోరుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి బాధితులకు వారి అనారోగ్య పరిస్థితులను గుర్తించి వెంటనే లక్ష రూపాయలు అందజేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కలెక్టర్ కార్యాలయంలో బాధితులను పరిశీలించి, వారికి రూ. లక్ష చొప్పున చెక్కులనుదేవరకొండ అమర్త్య రామ్ పుట్టినప్పటినుంచి పి ఆర్ ఎస్ సింద్రోమ్ అనే వ్యాధితో బాధపడుతున్నారు. రెండు సంవత్సరాల అమర్త్య రామ్ నాలిక లోపలికి వెళ్ళిపోయి ఊపిరి సలపని వ్యాధితో బాధపడుతున్నందున తల్లిదండ్రులు తమిళనాడులోని నాగరకోయిల్ ఆసుపత్రిలో చూపించి చికిత్స చేయిస్తున్నారు ఇప్పటివరకు సుమారు 7.5 లక్షలు ఖర్చు అయినట్లు తెలిపారురావికవతం మండలం జెడ్ కొత్తపట్నం గ్రామానికి చెందిన పాము ప్రసాద్ సొరియాసిస్ వ్యాధితో బాధపడుతు న్నారు నెలకు 40000 వరకు ఖర్చు చేస్తున్నారు. కసింకోట మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన మల్ల రోహిత్ మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు చికిత్సకు ప్రతి నెల 40000 ఖర్చు చేస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు

# చంద్రబాబు పర్యటనలు స్వచ్ఛందం - జగన్ రెడ్డి సభలు నిర్బంధం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో మహిళలు విద్యార్థులతో ప్రభుత్వం యంత్రాంగం సహకారంతో ఏర్పాటు చేసిన సభకు రాకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని వాలంటీర్ల బెదిరింపులతో ప్రతిపక్ష పార్టీలకు భయపడి హౌస్ అరెస్టులు సభలకు వచ్చిన వారి వెళ్లి పోకుండా పోలీసుల అడ్డుకట్ట వేసి సభలు నడుపుకోవడం జగన్ కి సిగ్గు అనిపించలేదా అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శించారు. ప్రతి రాష్ట్రంలోనూ జగన్ ఆస్తులు కూడ పెట్టుకుని పరోక్షంగా చంద్రబాబును పవన్ కళ్యాణ్ ను ఈ రాష్ట్రం కాకపోతే ఆ రాష్ట్రం ఒక భార్య కాకపోతే ఇంకో భార్యని వాస్తవాలు ప్రతిబించేటట్టు ఈనాడు ఆంధ్రజ్యోతి ఈటీవీ టీవీ5 సంస్థల ప్రచురించిన జగన్ వైఫల్యాలను చూసి తట్టుకోలేక దుష్ట చతుష్టయం అని వారిని నమ్మకండి నన్నే నమ్మండి ప్రజలను వేడుకోవడం జగన్ రెడ్డి అభద్రతా భావానికి నిదర్శనమని వెంకటరావు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు జిల్లాలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు ఎదురు చూస్తారని ఆయా సమస్యలు పరిష్కారం కోసం చెబుతారేమోనని కొంతమంది సభలకు వెళ్తారని కానీ వారు ఆశించిన సమస్యలను ప్రస్తావించకపోవడం జిల్లాలో పర్యటనలో ఇచ్చిన హామీలు కూడా మాట్లాడకపోవడం చెయ్యకుండానే ఈ ప్రాంతం అభివృద్ధిని చేశామని చెప్పుకోవడం అది జగన్ రెడ్డికే చెల్లిందని అబద్దాలు ప్రచారం చేయడంలో దిట్ట అని వెంకటరావు మండిపడ్డారు. మెడికల్ కళాశాలకు 500 కోట్లు మంజూరు చేశామని గతంలోనే ప్రకటించినప్పటికీ నిధులు విడుదల చేస్తున్నట్టు ఎక్కడ జీవో విడుదల కాలేదని కేంద్రం కూడా మంజూరు చేసినట్లు ఎక్కడ ప్రకటన కూడా లేదని ఇటువంటి ప్రకటనలు మూడున్నర సంవత్సరాలుగా వింటూనేమన్నావని,జిల్లా ఎస్పీముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆ ప్రాంతంలో షాపులు తీసుకోవచ్చుని, విద్యాసంస్థలు తెరుచుకో వచ్చునని ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రకటించి ప్రతిపక్ష పార్టీలను నిర్బంధించడం, విద్యాసంస్థల బస్సులను ప్రజలను తరలించడానికి బలవంతంగా తీసుకోవడం వంటి చర్యలకు పోలీస్ అధికారులు ఏం సమాధానం చెప్తారని వెంకటరావు ప్రశ్నించారు. జగన్ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ సభ గా కాకుండా రాజకీయ సభగా మార్చుకోవడం జగన్ రెడ్డి దివాలా కోరుతనానికి నిదర్శనమని వెంకటరావు ఘాటుగా విమర్శించారు.

# జనవరి 4న అనకాపల్లి దిబ్బ వీధిలో శ్రీ శ్రీనివాస కళ్యాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం దిబ్బ వీధి కొబ్బరి తోటలో జనవరి 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు మద్దాలకృష్ణారావు, ఎల్లపు గోవిందా ఎల్లపు సత్యనారాయణ విల్లూరి పరమేశ్వరరావు, కాండ్రేగుల జయరాం ఆళ్లసంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం కొబ్బరి తోటలో జరిగిన విలేకరుల సమావేశంలో నిర్వాహకులు శ్రీనివాస కళ్యాణం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రెండు పర్యాయాలు ఇదే ప్రాంగణంలో శ్రీనివాస్ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని మూడో దపా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ నెల రెండో తేదీన స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం, మూడవ తేదీన వైకుంఠ ద్వాదశి శ్రీవారి సర్వదర్శనం సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి తిరువీధి ఉత్సవం నిర్వహించబడుతుందని, నాలుగో తేదీన స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. కొన వెంకట సాయి వంశీకృష్ణ దాసన్ నేతృత్వంలో జరుగుతున్న ఈ కళ్యాణ వైభవానికి ప్రముఖ పండితులు తిరుమల తిరుపతి దేవస్థానం వ్యాఖ్యాత సుదర్శన సీతారామాచార్యులు వ్యాఖ్యానంతో కళ్యాణం సాగుతుందన్నారు తిరుమల మానసిక దర్శనం తో కార్యక్రమం సంపూర్ణమవుతుంది అన్నారు. కార్యక్రమంలో మద్దాల క్రాంతి కుమార్ మద్దాల వంశీ సాయికుమార్ కాండ్రేగుల రాము ఎల్లపు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణం తో పాటు ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు కల్పించడం జరుగుతుందని భారీ ఎత్తున ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

## విశాఖ పార్లమెంటరీ బీసీ సాధికారిక విభాగం కో-ఆర్డినేటర్‌గా శ్రీనివాసరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పార్లమెంట్ బీసీ సెల్ , బీసీ సాధికారి విభాగం కు కో ఆర్డినేటర్ గా తనకు పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించిందని ఎలమంచిలి నియోజకవర్గం మునగపాకకు చెందిన రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. తనకు ఈ గురుతరమైన బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేషలకు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్రకు శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు

## సంతోషిమాత అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలోని గవరపాలెంలో ఉన్న శ్రీ సంతోషిమాత అమ్మవారి 46వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఆలయ నిర్వహకులు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించారు. వీరిని ఆలయ కమిటీ సాదర స్వాగతం పలికి సాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని రత్నాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 81 కార్పొరేటర్ పీల లక్ష్మి సౌజన్య రాంబాబు 80 వార్డు ఇంచార్జ్ కొణతల భాస్కర్, పీల శ్యామ్, విల్లూరి ప్రసాద్, పెదకశెట్టి గోపి, కొణతల గోవింద్ కొణతాల పూర్ణ, పెతకం శెట్టి శ్రీనివాస్, కర్రి అప్పాజీ, కోరుబిల్లి ఆరుద్ర, మల్ల రామకృష్ణ, ఎస్. వెంకట్రావు,యల్లపు శ్రీనివాస్ రేపాక ఇంద్ర కుమార్, కొణతాల పరదేశి నాయుడు, ఆడారి రవికుమార్, శ్రీ సంతోషిమాత మహిళా సంఘం, సిద్ధి వినాయక సేవా సంఘం, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మంత్రి అమర్నాథ్ చొరవతో బాధితునికి ఆర్థిక సహాయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన మళ్ల రోహిత్ పుట్టినప్పటినుంచి మెదడు ఎదుగుదల లేకపోవడంతో దయనీస్థితిలో జీవనాన్ని గడుపుతున్నాడు. ఈ చిన్నారికి వైద్యం అందించడానికి తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమతలేదు. తమ బిడ్డ దైన్యస్థితిని చూస్తూ నిత్యం బాధ పడే ఈ కుటుంబం మంత్రి గుడివాడ అమర్నాథ్ ను ఆశ్రయించింది. రోహిత్ తండ్రి యుగంధేశ్వరరావు, తల్లి భాగ్య మంత్రి వద్దకు వచ్చి తమ బిడ్డకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు సహకరించాలని కోరారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి నర్సీపట్నంలో పర్యటించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని, ఆ సందర్భంలో రోహిత్ ను నర్సీపట్నం తీసుకురమ్మని మంత్రి చెప్పడంతో శుక్రవారం ఈ బాధితులు నర్సీపట్నం చేరుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభా కార్యక్రమం ముగించుకుని బయటికి వచ్చిన వెంటనే అమర్నాథ్, సీఎం జగన్మోహన్ రెడ్డికి రోహిత్ ను చూపించి ఆ బిడ్డ పడుతున్న ఇబ్బందులను వివరించారు. వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలెక్టర్ ను పిలిచి, ఈ బిడ్డకు తక్షణ వైద్య సహాయం కింద లక్ష రూపాయలు అందించాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల అనుసరించి రోహిత్ వైద్యం కోసం కలెక్టర్ లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఆ చెక్కును శనివారం మంత్రి అమర్నాథ్ రోహిత్ తల్లిదండ్రులకు అందజేశారు. దీంతో రోహిత్ తల్లిదండ్రులు మంత్రి అమర్నాథ్ కు, కలెక్టర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# కశింకోటలో అట్టహాసంగా న్యూ ఇయర్ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వచ్చే ఏడాది కసింకోట మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని. ఇప్పటికే ఈ ప్రాంతంలో ఆరు కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. వెదురుపర్తి, కశింకోట పంచాయతీల సచివాలయ సిబ్బంది స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంత్రి అమర్నాథ్ సమక్షంలో శనివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన మంత్రి అమర్నాథ్ ను సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తీసుకువెళ్లడంలో సచివాలయ సిబ్బంది బాగా శ్రమించారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 1,30,000 మంది సచివాలయ సిబ్బందిని రెగ్యులరైజ్ చేస్తూ జగన్మోహన్ రెడ్డి చారిత్రక నిర్ణయం తీసుకున్నారని అమర్నాథ్ అన్నారు. 50,000 మంది ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జగన్మోహన్ రెడ్డి కార్మికుల జీవితాలలో వెలుగు నింపారని అన్నారు. వచ్చే కొత్త సంవత్సరంలో కూడా రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా, కార్మిక, కర్షక సంక్షేమానికి జగన్మోహన్ రెడ్డి మరింతగా చేయూతని అందిస్తారన్న ఆశ భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వచ్చే కొత్త సంవత్సరంలో ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి అమర్నాథ్ కోరుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు, స్కిల్ డెవలప్మెంట్ వెనుక గల మామిడి తోటలో వైయస్సార్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన టీములకు విశాఖ తూర్పు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ చేతుల మీదగా విజేతలకు రు.

ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శంకర్రా,మకృష్ణ, గురువులు ఆంటోనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు, వెంకటరెడ్డి, శ్రీను, పోలరావు, అప్పలనాయుడు, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన సీఐ మోహన్ రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో దేముని గమ్మం దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జనవరి 2 తేదీన ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి జివి రమాబాయి తెలియజేశారు. శనివారం ఆలయంలో వైకుంఠ ఏకాదశి రోజున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆలయాన్ని పరిశీలించిన పట్టణ సీఐ దాడి మోహన్ రావు తెలిపారు. క్యూలైన్లు, భక్తులకు తాగునీరు, ట్రాఫిక్, పట్టణ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, వైకుంఠ ఏకాదశి రోజు స్వామివారిని ప్రజా ప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకుంటారని,ఆలయానికి వచ్చే భక్తులకు కరోనా జాగ్రత్తలు పాటిస్తూ భక్తులు మాస్కులు ధరించి దర్శనానికి రావాలని ఈవో రమాబాయి కోరారు. జీవీఎంసీ, రెవెన్యూ సిబ్బంది సహకారంతో గుడి పరిసర ప్రాంతాలు పరిశుభ్రముగా చేస్తున్నామని, వైకుంఠ ఏకాదశి రోజు భక్తులకు ఉచితంగా ప్రసాదము, మెడికల్ హెల్త్ సెంటర్, మొబైల్ టాయిలెట్లు ని కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు, సేవాదళ్ సభ్యులు సహకారం ,పోలీసు డిపార్ట్మెంట్, ఆర్డీవో, జీవీఎంసీ డిపార్ట్మెంట్ అధికారులతో ఇప్పటికే చర్చించామని ఆమె తెలియజేశారు. ఎస్సై సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజ బాబు. తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పటాన్ శెట్టి రవి శుభాష్ పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో ఆధార్ మోనిటరింగ్ కమిటీ సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు మీ ఆధార్ ని 10(2010 నుండి 2015 మధ్యలో చేసుకున్న వారు డాక్యుమెంట్ అప్ డేట్ చేసుకోవాలని లేదంటే ప్రభుత్వ పథకాలు వర్తించవని చెప్పారు.) సంవత్సరాల క్రితం పొంది మరియు దానిని ఎప్పుడూ అప్డేట్ చేయలేకపోతే అప్ డేట్ చేసుకోవాలన్నారు. 5 సంవత్సరాలు దాటిన వారు కొత్తగా నమోదు చేయాలని, తిరిగి 15 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని చెప్పారు. అప్డేట్ చేసిన ఆధార్-శక్తివంతమైన ఆధార్ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. ఒక దేశం ఒక రేషన్ కార్డు కార్యక్రమం కింద లబ్దిదారులు దేశంలో ఎక్కడి నుండైనా రేషన్ పొందవచ్చు న్ని వివరించారు. ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ చేయడం వలన బ్యాంకు ఖాతా తెరవడం సులభతరమని చెప్పారు. దాదాపు 1000 ప్రభుత్వ పథకాలు/కార్యక్రమాల ప్రయోజనాలను నివాసితులు లబ్ధిపొందుతున్నట్లు వివరించారు. ఆధార్ ను ఉపయోగించి మొబైల్ సిమ్ పొందడం సులభతరమన్నారు. వివిధ స్కాలర్షిప్ పథకాలకు మెరుగైన సౌలభ్యమన్నారు.

తప్పిపోయిన కుటుంబ సభ్యులను ఆధార్ సహాయంతో తిరిగి వారి కుటుంబాలతో కలపడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

మీరు ఆదాయపు పన్ను చెల్లింపుదారు అయితే, మీరు మీ ఆదాయపు పన్ను రిటర్న్ ను సులభంగా ఇ-వెరిఫై చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటరమణ, జియస్డబ్ల్యూఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, ఆధార్ ప్రాజెక్టు మేనేజర్ గిరిధర్, సిఎస్సి మేనేజర్ జగదీష్, తదితర అధికారులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలను గడప వద్దకే చేర్చుతున్న ఘనత ఒక్క వైసిపి ప్రభుత్వానిదే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** డికే పట్నం సచివాలయం పరిధిలో 5వ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బొడ్డవలస, టోంకి గ్రామాల ప్రజలను నేరుగా వారి గడపల వద్దన కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలిపి, వారికి ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తూ గౌ, సీఎం వైఎస్ జగన్ గారిని దీవించమని కోరుతూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం రూరల్: మండల పరిధిలో గల డికే పట్నం సచివాలయం పరిధిలో గిరిజన గ్రామాలలో వరుసగా 5వ రోజున శనివారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి బొడ్డవలస మరియు తోంకి గ్రామాలలో గల ప్రతీ ఒక్క గిరిజనుల ఇంటి గడపలను సందర్శించి వారిని నేరుగా కలుసుకోవడం జరిగినది. గడప గడపకు కార్యక్రమానికి ముందుగా బొడ్డవలసా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ఎంపీటీసీ సభ్యులు వాటక సత్యవతి, సర్పంచ్ సీదరపు సీతమ్మ, గ్రామ వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే గారు ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లతో కలిసి గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రతీ ఒక్కరూ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని అందుకు మీ అందరి ఆశీర్వాదములు కావాలి అని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరిగినది. అలానే ఆయా గ్రామాలలో గల సమస్యలను గుర్తించి వారిని పరిష్కరించేందుకు వెను వెంటనే చర్యలు తీసుకొని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలను జారీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ ఏం బాగ్యశ్రీ, బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బి రవి కుమార్, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, జీ శంకర్రావు, పి సూరిబాబు, కో అప్షన్ ఎంపీటీసీ షేక్ ఖరీం వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, భీమవరం కృష్ణమూర్తి (బికేఏం), మడక విశ్వనాథం, బంకపల్లి రామకృష్ణ, బంకపల్లి వాసుదేవరావు, యాల్ల ప్రతాప్, సవరాపు రాజారావు, చందాన శివాజీ, ముప్వల సత్యం నాయుడు, కాపారపు సత్యన్నారాయణ, వెంపలి గురురాజు, తోడబంది రవికుమార్, బి త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరావు, శీదరపు సూరయ్య, ఏ రామకృష్ణ, ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, లచ్చయ్య, మండల అధికారులు ఎంపిడిఓ, ఏంఅర్ఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఏం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సాగర తీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలోని సముద్ర తీర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం లో భాగంగా భీమిలి బీచ్ లో సాగర స్వచ్ఛత 8 వ విడత బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్,దివిస్ జీఎం వై ఎస్ కోటేశ్వరరావు తో కలిసి ప్రారంబించారు.

8 వ విడత బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని భీమిలి లైట్ హౌస్ వద్ద నిర్వహిస్తున్నామని, ఇప్పటికే విశాఖలో 7 విడతలుగా బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలను కొనసాగించామన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, చెత్తాచెదారాలను సేకరించి సద్వినియోగం చేస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఉదయం 6-30 గంటల నుండి 8 గంటల వరకు బీచ్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. మొత్తం 467 కెజీల చెత్త సేకరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీఎంహెచ్వో శాస్త్రి, తహసిల్దార్ వేణుగోపాల్, జోనల్ కమిషనర్ వెంకటరమణ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## అమరజీవి చరిత్రపై విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహాత్ముల చరిత్ర ప్రతి విద్యార్థికి తెలియాలనే ఉద్దేశంతో పట్టణానికి చెందిన విరాట్ల నరసింహమూర్తి వెంకటరమణ మినీ కళ్యాణ మండపం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల నందు

అమరజీవి పొట్టి శ్రీరాములు చరిత్ర ఉద్దేశించి 200 మంది విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్ నిర్వహించారు. అందులో ఎంపికైన వందమంది విద్యార్థులకు పెన్ను పుస్తకాలను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవర్శెట్టి వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించి విద్యార్థులందరికీ కార్యక్రమం చేపట్టేందుకు కే. కామేశ్వరరావు, కే నగేష్, వివీ సన్యాసిరావు, సందీప్ శర్మ తదితరుల ప్రోత్సాహంతో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడుతున్నట్లు నరసింహమూర్తి వివరించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థితికి వెళ్లి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ గంగాధర్, పి నాగేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



















VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488